జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 48 | హైదరాబాద్, డిసెంబర్ 7 సోమవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00


# రైతుల దీక్షకు కేసీఆర్ మద్దతు

## రైతుల పోరాటం న్యాయబద్ధమైనది : కేసీఆర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 ప్రజాపాలన: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో రైతులు చేపట్టిన దీక్షకు తెలంగాణ ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మద్దతు ప్రకటించారు. రైతులపై కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 8న రైతు సంఘాలు తలపెట్టిన భారత్ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. భారత్ బంద్‌లో రాష్ట్ర వ్యాప్తంగా టీఆర్ఎస్ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారత్ బంద్ విజయవంతానికి టీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. బంద్‌ను విజయవంతం చేసి రైతులకు అండగా నిలవాలని కేసీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతుల పోరాటం న్యాయబద్ధమైనది, వారి డిమాండ్స్‌కు టీఆర్ఎస్ పార్టీ మద్దతినిస్తుందని ఆదివారం ఓ ప్రకటన ద్వారా సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు కేంద్ర మంత్రులు, 40 మంది రైతు సంఘాల ప్రతినిధులతో ఐదో విడత చర్చలు జరిగాయి. దాదాపు 4 గంటలపాటు జరిగిన చర్చలకు కేంద్రం తరఫున వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ నాయకత్వం వహించారు. అయినప్పటికీ.. ఆందోళన బాట పట్టిన రైతు సంఘాలతో కేంద్రం జరిపిన చర్చలు ఎటూ తేలకుండానే ముగిశాయి. శనివారం జరిగిన ఐదో విడత చర్చల్లో వ్యవసాయ చట్టాల రద్దుపైనే రైతు సంఘాల ప్రతినిధులు ప్రధానంగా పట్టుబట్టారు. అయితే, నిర్దుష్ట ప్రతిపాదనలు చేసేందుకు కేంద్రం 9వ తేదీ వరకు సమయం కోరింది. దీంతో 11 రోజులుగా దేశ రాజధాని కేంద్రంగా చేపట్టిన రైతు సంఘాల ఆందోళన మరికొద్ది రోజులు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. తమ డిమాండ్ల సాధనకు 8వ తేదీన రైతు సంఘాలు భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ బంద్‌కు పలు ప్రతిపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి. మంగళవారం నాటి బంద్‌కు మద్దతుగా పెద్ద ఎత్తున రైతులు దేశ రాజధానికి చేరకుంటున్నారు.



**విపక్షాల మద్దతు..**

8వ తేదీన రైతు సంఘాలు ఇచ్చిన భారత్ బంద్ పిలుపునకు కాంగ్రెస్‌తోపాటు ఆర్జేడీ, తృణమూల్ కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్, ఆర్ఎస్పీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తదితర వామపక్షాలు, డీఎంకే మద్దతు ప్రకటించాయి. బంద్‌కు 10 కేంద్ర కార్మిక సంఘాల వేదిక మద్దతుగా నిలిచింది. రైతులకు మద్దతుగా పంజాబ్‌కు చెందిన పలువురు మాజీ క్రీడాకారులు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు తమ పద్మశ్రీ, అర్జున అవార్డులను వాపసు చేసేందుకు ఢిల్లీకి బయలుదేరారు.

# 8న భారత్ బంద్ విజయవంతం చేయాలి:కేటీఆర్

హైదరాబాద్: ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, అభివృద్ధి చేస్తూ ముందుకెళ్లాలని మంత్రి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు (కేటీఆర్) అన్నారు. ఆదివారం ఆయన గ్రేటర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గ్రేటర్‌లో మన ప్రయత్న లోపం లేదు.. ఎమోషన్ ఎలక్షన్ జరిగింది. సిట్టింగ్‌లను మార్చిన చోట టీఆర్ఎస్ గెలిచింది. సిట్టింగ్‌లను మార్చని చోట ఓడిపోయాం.. ఇక్కడే లెక్క తప్పింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇదే పరిస్థితి రిపీట్ అయ్యే ప్రమాదం ఉంది. గ్రేటర్ ఫలితాలను గుణపాఠంగా తీసుకుందామని" ఆయన పేర్కొన్నారు. (మిగతా 2లో..)




# బహుజనుల ఐక్యతే అంబేద్కర్ కు నిజమైన నివాళి

### తెలంగాణ రోడ్డు భవనాల ఎస్ సి ఎస్ టి సంక్షేమ సంఘం అధ్యక్షులు గంగారాం

**ఆయనను దళితుల నాయకునిగా కొందరు భావించడం దురదృష్టకరం**

**అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే దళిత, బహుజనులు రిజర్వేషన్లు పొందుతున్నారు**

**అంబేద్కర్ 64వ వర్దంతి సభలో స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్. కె. శివ భాగ్యరావు**





హైదరాబాద్ (ప్రజాపాలన ):రాజ్యాంగ రూపకర్త , బహుజనుల ఆరాధ్యదైవం డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ 64 వ వర్ధంతి ని పురస్కరించుకొని స్నేహ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తెలంగాణ ఎస్ సి, ఎస్ టి రోడ్డు భవనాల శాఖా సంక్షేమ సంఘం అధ్యక్షులు సూపరింటెండెంట్ ఇంజనీర్ ఏ . గంగారాం ,తెలంగాణ ఎస్ సి, ఎస్ టి విద్యుత్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మేడి రమేష్ , కెనరా బ్యాంకు ఎస్ సి ఎస్ టి సంక్షేమ సంఘం జోనల్ కార్యదర్శి పి కె కుమార్,స్నేహా సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యారావు లు, మాస్టర్ కీ ఛానల్ (అంబెడ్కర్ టి వి ) డైరెక్టర్ కో ఆర్డినేషన్ ఆరేపల్లి రాజేందర్ హాజరయ్యారు .అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాలలతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో గంగారాం మాట్లాడుతూ బహుజనులు ఒక తాటి పై నిలుచుని బహుజనుల అభివృద్ధికి పాటుపడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రతి ఒక్కరు స్వార్ధం విడనాడాలని , మనం తినే ప్రతీ మెతుకు అంబెడ్కర్ పెట్టిన బిక్ష అని, మనం చేసే ఉద్యోగం , సంఘంలో ఈ గౌరవ ప్రదమైన స్థానం ఆయన బిక్షే అని మరవొద్దన్నారు . ఈ మాస్టర్ కీ ఛానల్ బహుజనుల అభ్యున్నతికై ,బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా స్థాపించిన కటికల శివ భాగ్యారావు గారికి బహుజన సమాజం మొత్తం అండగా నిలవాలన్నారు .

స్నేహ సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ

ప్రపంచ మేధావి , రాజ్యాంగ రూపకర్త అంబెడ్కర్ ని ఆయన జయంతి రోజో , వర్ధంతి రోజో ఒక పూల మాల వేసి చేతులు దులుపుకునే ఈ అగ్రవర్ణ నాయకులు , ఆయన్ని కొందరికి పరిమితం చేస్తూ , ప్రపంచానికి వెలుగు చూపిన మహానుభావునిగా చూపలేకపోతున్నారన్నారు. గత 20 సంవత్సారాలుగా స్నేహ సంస్థల చైర్మన్ గా బహుజనుల సమస్యలపై పోరాడే నాయకుడు , మీడియా ఏది లేదన్నారు . 1856 మార్చి 18 న అంబెడ్కర్ చెప్పినట్టు మన బహుజనుల కొరకు మనమే పోరాడాలన్నదే మాస్టర్ కీ ఛానల్ నెలకొల్పడానికి స్ఫూర్తి అన్నారు. ఈ ఛానల్ వికేంద్రీకరణ పద్దతి లో ఏర్పడిందన్నారు . రెండు తెలుగు రాష్ట్రాలలో 294 నియోజక వర్గాల సభ్యులు ఈ మాస్టర్ కీ ఛానల్ కి యజమానులె అన్నారు. బహుజనుల సమస్యలే మాస్టర్ కీ ఛానల్ ఏకైక ఎజెండా అని బహుజనులకు రాజ్యాధికారమే మాస్టర్ కీ ఛానల్ లక్ష్యం అన్నారు . ఈ కార్యక్రమంలో మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ లు పాల్గొన్నారు .

# చైనా మరో దుస్సాహసం..




## అరుణాచల్ దగ్గర మూడు గ్రామాల నిర్మాణం

న్యూఢిల్లీ,డిసెంబర్ 6 ప్రజాపాలన: సరిహద్దులో చైనా ఆగడాలు కొనసాగుతూనే ఉన్నాయి. లధాక్ నుంచి అరుణాచల్ వరకు ఏదో ఒక చోట ఇండియాను రెచ్చగొట్టే కార్యకలాపాలకు పాల్పడుతూనే ఉంది. తూర్పు లధాక్ ప్రాంతంలో ఆక్రమణకు ప్రయత్నించి అడ్డొచ్చిన భారత జవాన్లపై దాడి చేసిన చైనా.. ఆ తర్వాత వివాదాస్పద డోక్లాం ప్రాంతంలో భూటాన్ భూభాగంలో ఓ గ్రామాన్నే నిర్మించింది. తాజాగా అరుణాచల్ ప్రదేశ్ సమీపంలో తన భూభాగంలోనే మూడు గ్రామాలను నిర్మించింది. ఇండియా, చైనా, భూటాన్ దేశాల జంక్షన్‌లో అరుణాచల్ ప్రదేశ్‌కు పశ్చిమాన ఉన్న బమ్ లా పాస్‌కు 5 కిలోమీటర్ల దూరంలోనే ఈ గ్రామాల నిర్మాణం చేపట్టడం గమనార్హం. అరుణాచల్ ప్రదేశ్ తమ భూభాగమే అంటూ కొన్ని దశాబ్దాలుగా చైనా పేచీ పెడుతున్న సంగతి తెలిసిందే. తన మ్యాప్‌లో ఈ భారతదేశ రాష్ట్రాన్ని దక్షిణ టిబెట్‌లో భాగంగా చూపిస్తోంది. అలాంటి కీలక ప్రదేశానికి దగ్గర్లో చైనా ఈ నిర్మాణాలు చేపట్టడం చూస్తుంటే మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. సరిహద్దులో చొరబాట్లను పెంచడం కోసం కమ్యూనిస్ట్ పార్టీలోని హన్ చైనీస్, టిబెటెన్ సభ్యులను భారత సరిహద్దు దగ్గర మోహరిస్తోందని చైనా వ్యవహారాల పరిశీలకుడు బ్రహ్మ చెలానీ అన్నారు. దక్షిణ చైనా సముద్రంలో జాలర్లను ఎలా అయితే ఉపయోగించుకున్నదో.. ఇండియా పెట్రోలింగ్ నిర్వహించే హిమాలయ ప్రాంతాల్లో పశువుల కాపర్లను అలాగే వాడుకుంటోందని ఆయన వెల్లడించారు. ఇప్పుడు అరుణాచల్‌కు దగ్గరలో చైనా నిర్మించిన గ్రామాలు.. దాదాపుగా తూర్పు లధాక్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పుడు (మిగతా 2లో..)

# మా వ్యాక్సిన్‌కు అనుమతివ్వండి

## ఇండియాను కోరిన ఫైజర్

న్యూఢిల్లీ,డిసెంబర్ 6 ప్రజాపాలన:అమెరికా ఫార్మా కంపెనీ ఫైజర్ తన కరోనా వైరస్ వ్యాక్సిన్ అత్యవసర వినియోగానికి అనుమతి ఇవ్వాలని ఇండియాను కోరింది. ఈ మేరకు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ)కి దరఖాస్తు చేస్తుంది. మన దేశంలో ఓ వ్యాక్సిన్ వినియోగానికి అనుమతి ఇవ్వాలని కోరిన తొలి సంస్థ ఫైజరే. ఇప్పటికే ఈ సంస్థ వ్యాక్సిన్‌కు యునైటెడ్ కింగ్‌డమ్, బహ్రెయిన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాయి. అతి త్వరలోనే బ్రిటన్‌లో ఈ వ్యాక్సిన్‌ను ప్రజలకు అందుబాటులోకి తేనున్నారు. ఇండియాకు తమ వ్యాక్సిన్‌ను దిగుమతి చేసి ఇక్కడ విక్రయించడానికి, పంపిణీ చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈ నెల 4న ఫైజర్ డీసీజీఐకి దరఖాస్తు చేసుకుంది. అంతేకాదు కొత్త డ్రగ్స్, క్లినికల్ ట్రయల్స్ నిబంధనల ప్రకారం.. తమ వ్యాక్సిన్‌ను ఇండియాలోని ప్రజలపై క్లినికల్ ట్రయల్స్ చేయాల్సిన అవసరం లేకుండా చూడాలని కూడా కోరింది. అయితే ఇండియాలో ఒక వ్యాక్సిన్‌ను అనుమతించాలంటే.. ఇక్కడ క్లినికల్ ట్రయల్స్ తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. కానీ ఫైజర్ మాత్రం ఇలాంటి ట్రయల్స్ నిర్వహిస్తామని ఇప్పటి వరకూ కోరలేదు. అయితే డీసీజీఐకి స్థానికంగా క్లినికల్ ట్రయల్స్‌ను మినహాయించే విచక్షణాధికారం ఉంది. ఇప్పటి వరకైతే ఇలాంటి విచక్షణాధికారాన్ని డీసీజీఐ ఎప్పుడూ ఉ




పయోగించలేదు. యూకేలో అనుమతి సాధించిన తర్వాత ఇండియాలోనూ తమ వ్యాక్సిన్ వినియోగం కోసం ఫైజర్ గట్టిగానే ప్రయత్నిస్తోంది. అయితే ఈ ఫైజర్ వ్యాక్సిన్‌ను మైనస్ 70 డిగ్రీల ఉష్ణోగ్రత దగ్గర స్టోర్ చేయాల్సి ఉండటంతో.. అందుకు తగిన వసతులు ఇండియాలో లేవని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఇండియాలో వ్యాక్సిన్‌లను 2 నుంచి 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో స్టోర్ చేసి ఉంచుతారు.


## అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం

**Ambedkar Rajaneethi Movement (ARM)**

www.ambedkarrajaneethi.com

### బహుజనుల కోసం డిమాండ్లు

1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతీ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

### ఆహ్వానం

అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.

**జై భీం, జై ఫూలే, జై బహుజన**

సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

# భారత్ బంద్ విజయవంతం కావాలి

## నూతన సాగు చట్టాల రద్దు కోసం రైతులతో కలిసి పోరాడుదాం
## మోడీ ప్రభుత్వం ప్రజాపక్షామా.. కార్పోరేట్ పక్షమా తేల్చుకోవాలి

మధిర,డిసెంబర్ 6 ప్రజాపాలన: కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన నూతన సాగు చట్టాల రద్దును డిమాండ్ చేస్తూ 8న జరిగే భారత్ బంద్ ను విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మందడపు నాగేశ్వరరావు గారు ఒక ప్రకటనలో తెలియజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఏకపక్షంగా పార్లమెంటు ఉ భయసభల్లో ఆమోదింపచేసుకున్న చట్టాలు రైతుల పాలిటి శాపంగా మారనున్నాయన్నారు. చట్టాలు అమలు జరిగితే రైతులు, రైతు కూలీలు తీవ్రంగా నష్టపోవడంతోపాటు పేద ప్రజలు ఆకలితో అలమటించే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులు ప్రజలకోసం కాకుండా కార్పోరేట్ శక్తులకోసం మాత్రమే పనిచేస్తోందని విమర్శించారు. గడిచిన ఆరేళ్ళ కాలంలో ప్రజలకు మేలు చేసే ఏ చట్టాన్ని కేంద్రం తీసుకురాలేదని, కేవలం ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులను కుభేరులుగా మార్చే నిర్ణయాలు, చట్టాలకు ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. వ్యాపార వాణిజ్య బిల్లు, సేవల ఒప్పందం బిల్లు, నిత్యావసర సరుకుల రవాణా బిల్లులు రైతులకు గుదిబండగా మారనున్నాయన్నారు. రైతుకు గుదిబండగా మారనున్న వ్యవసాయ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా దేశంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడానికి, వ్యవయరంగాన్ని పూర్తిగా కార్పోరేట్లకు అప్పజెప్పేందుకు వీలుగా ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ మూజువాణి ఓటుతో బిల్లును పాస్ చేయించుకున్న బిల్లులను వ్యతిరేకిస్తూ 11 రోజులుగా దేశరాజధాని ఢిల్లీలో రైతులు నిర్వహిస్తున్న ఆందోళనకు



ప్రజలు అండగా నిలవాలని, అందుకోసం 8న జరిగే బంద్ లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## చైనా మరో దుస్సాహసం..

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించినవే అని భావిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17న ఆ ప్రాంతంలో 20 నిర్మాణాలతో తొలి గ్రామాన్ని నిర్మించినట్లు ప్లానెట్ ల్యాబ్స్ నుంచి పొందిన ఫొటోలు స్పష్టం చేస్తున్నాయి. ఆ తర్వాత నవంబర్ 28 నాటికి ఆ పక్కనే మరో రెండు గ్రామాలు వెలిశాయి. అందులో ఒక గ్రామంలో 50 వరకు నిర్మాణాలు ఉన్నాయి. ఈ మూడు గ్రామాలను ఒక్కో కిలోమీటర్ దూరంలో అధునాతన రోడ్లతో అనుసంధానించారు.

## 8న భారత్ బంద్ విజయవంతం చేయాలి:కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి పెట్టాలన్నారు. దేశంలో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని.. సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ నెల 8న భారత్ బంద్ విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా గల్లీ గల్లీ బంద్ కావాలన్నారు. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు.. బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 8న వ్యాపార, వాణిజ్య వర్గాలు కూడా బంద్‌లో పాల్గొన్నాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి వ్యాపారవేత్త 2 గంటల పాటు బంద్ పాటించాలని, ఢిల్లీ పెద్దల దిమ్మతిరిగేలా తెలంగాణ బంద్ విజయవంతం కావాలని తెలిపారు. కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలు వెనక్కి తీసుకోవాలని మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

## భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా అంబేద్కర్ 64 వ వర్ధంతి వేడుకలు



### భారతజాతి గర్వించదగ్గ సామాజిక విప్లవకారుడు మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్
### భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 6 ప్రజాపాలన:సామాజిక న్యాయం కోసం సమసమాజ స్థాపన కోసం అణచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాలు మహిళల అభ్యున్నతి కోసం అహరహం కృషి చేసిన త్యాగధనుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని తన అపరిమిత మేధస్సుతో భారత రాజ్యాంగాన్ని రచించిఅందులో ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీలు మహిళల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లను పొందుపరిచి ఆయా జాతులకు సమాజంలో సమున్నత స్థానాన్ని కల్పించిన మహానుభావుడు భిన్నత్వంలో ఏకత్వం గా విభిన్న కులాలు విభిన్న మతాలు విభిన్న జాతులు విభిన్న సంస్కృతులు గల భారతదేశానికి తన రాజ్యాంగం ద్వారా దశ దిశా నిర్దేశం తత్వాన్ని సూచించిన మార్గదర్శకుడు భారత జాతి గర్వించదగిన సామాజిక విప్లవకారుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు 06. 12 2020 నాడు భారతరత్న అంబేద్కర్ 64 వ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్ లో గల సంఘ కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేసిన వేడుకలకు మద్దెల ముఖ్యఅతిథిగా పాల్గొని సందేశం ఇచ్చారు తొలుత అతిథులంతా బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ అమర్ రహే సాధిద్దాం సాధిద్దాం అంబేద్కర్ గారి ఆశయాలను సాధిద్దాం అనే నినాదాలతో ప్రాంగణం మార్మోగింది ఈ సందర్భంగా మద్దెల శివకుమార్ మాట్లాడుతూ బాల్యంలోనే అంటరానితనాన్ని చవిచూసిన అంబేద్కర్ ఈ అంటరానితనాన్ని కుల వివక్షతను రూపుమాపాలి అంటే చదువు ఒక్కటే ఆయుధమని గురించి అంకితభావం కృషి దీక్షా దక్షతలు కఠోర పరిశ్రమ తో ప్రపంచంలోనే అత్యున్నత విద్యనభ్యసించిన మహా మేధావిగా ప్రసిద్ధికెక్కిన అంబేద్కర్ తను సంపాదించిన విజ్ఞానాన్ని సు ప్రయోజనం కోసం కాకుండా సామాజిక ప్రయోజనం కోసం త్యాగాలు చేసిన మానవతావాది సమతా వాది గొప్ప పరిపాలనాదక్షుడు రాజనీతిజ్ఞుడు నిమ్నజాతుల జీసస్ అని మద్దెల కొనియాడారు బాబాసాహెబ్ పిలుపునిచ్చిన అభ్యసించి బోధించు సమీకరించు పోరాడు అనే నినాదాలతో పాటు పే బ్యాక్ టు ద సొసైటీ మరియు కులాంతర వివాహాలు రాజ్యాధికారం అనే అంశాలపై దళితులంతా ఐక్యత గా పోరాటం చేయాలని అభ్యుదయవాదులు అంబేద్కర్ ఇష్టులు విజ్ఞులు ప్రజా ప్రతినిధులు మేధావులు అందరూ కూడా అంబేద్కర్ గారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మద్దెల ఆవేదన వ్యక్తం చేస్తూ అంబేద్కరిజం అంటే అవగాహన లేని కొంతమంది స్వార్థపూరిత దళిత నాయకులు తమ తమ స్వప్రయోజనాల కోసం తమ మనుగడ కోసం తమ పబ్బం గడుపుకోవడం కోసం తాము బ్రతకడం కోసం దళితుల మధ్య అనైక్యతను పెంచి పోషిస్తూ చిచ్చులు పెడుతూ దళిత వాదాన్ని అంబేద్కర్ వాదాన్ని నిర్వీర్యం చేస్తూ అప్రతిష్టపాలు చేస్తున్నారని వాడికి తగిన విధంగా బుద్ధి చెప్పి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లతా ఏకం కావాలని మద్దెల ఆకాంక్షించారు చివరిగా ప్రముఖ కళాకారులు సింగర్ ఆఫ్ సింగరేణి అలీ శంకర్ మరియు మద్దెల శివ కుమార్ గారు ఆలపించిన అంబేద్కర్ గీతాలు సభను అలరించాయి ఈ కార్యక్రమంలో మద్దెల తో పాటు సంఘ ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు గౌరవ సలహాదారులు చంద్రగిరి గోపీచంద్ సబ్బవరపు మధుసూదన్ చిన్ని కోదాడ శ్రీనివాస్ పి సురేందర్ ఉపాధ్యక్షులు అంతోటి పాల్ ఏలేటి వెంకటేశ్వర్లు ప్రచ ర కార్యదర్శులుబొమ్మిడి మల్లికార్జున్ లావుడియా సత్యనారాయణ మూడు బాలు గౌరవాధ్యక్షులు నయీమ్ కురేషి గౌరవ సలహాదారులు సింగరేణి లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్ మహిళా నాయకురాలు నక్క సృజన చంద్రకళవసంత మైనార్టీ నాయకులు తో త పాష టీ జోసఫ్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు



డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇనుగాల భీమారావు




బాబా సాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 64 వ వర్ధంతి సందర్భంగా లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇనుగాల భీమారావు, ఉపాధ్యక్షుడు పెండ్యాల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి మేకల విజయ లక్ష్మి, సదానంద్, శ్రీదేవి, యాదయ్య తదితరులు





డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 64వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళ్లు అర్పిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత వి హనుమంతరావు, కాంగ్రెస్ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ మహేశ్వర రాజు, కార్మిక నాయకుడు గొల్లపల్లి దయానంద రావు, పేదల అభివృద్ధి సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల అబ్బయ్య తదితరులు

# వ్యాక్సిన్ పంపిణీకి..

## ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ సిద్ధం



న్యూఢిల్లీ, డిసెంబర్ 6 ప్రజాపాలన: కరోనా వైరస్ వ్యాక్సిన్ కొన్ని వారాల్లోనే రాబోతోందని భారత ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వ్యాక్సిన్ పంపిణీకి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ సిద్ధమవుతోంది. ఇప్పటికే 100 వరకు రవాణా విమానాలు, హెలికాప్టర్లను దీనికోసం రెడీగా ఉంచింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు వ్యాక్సిన్ చేరవేయడానికి ఎయిర్‌ఫోర్స్‌నే వినియోగించుకుం టారన్న ఉద్దేశంలో ఐఏఎఫ్ మూడంచెల వ్యవస్థను సిద్ధం చేసుకుంటోంది. ఫార్మా కంపెనీల నుంచి భారీగా వ్యాక్సిన్‌లను ఎయిర్‌లిఫ్ట్ చేయడానికి సీ-17 గ్లోబ్‌మాస్టర్, సీ-130జే సూపర్ హెర్క్యులస్, ఐఎల్ 76లు పని చేయనున్నాయి. ఇక ఏఎన్-32, డోర్నియర్లను చిన్న చిన్న కేంద్రాలలో మోహరించనున్నారు.ఇక చివరి దశలో వ్యాక్సిన్ల పంపిణీని ఏఎల్‌హెచ్, చీతా, చినూక్ హెలికాప్టర్లు చూసుకుంటాయి. దేశంలోని 30 కోట్ల మందికి మొదటి దశలో భాగంగా వ్యాక్సిన్ పంపిణీ చేయడానికి ప్రత్యేకంగా ఓ టాస్క్ ఫోర్స్ పని చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడిం చిన సంగతి తెలిసిందే. ఈ టాస్క్‌ఫోర్స్‌లో రక్షణ, హోం, ఆరోగ్య మంత్రి త్వ శాఖలు ఉంటాయి. వ్యాక్సిన్‌లను పంపిణీ చేయడంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్రముఖ పాత్ర పోషించడం ఇదే తొలిసారి కాదు. 2018లో రూబెల్స్, మీజెల్స్ టీకాలను దేశంలోని మారుమూల ప్రాంతాలకు చేరవేసింది. నోట్ల రద్దు సమయంలో కొత్త నోట్లను యుద్ధ ప్రాతిపదికన దేశంలోని వివిధ ప్రాంతాలకు చేరవేయడంలో ఎయిర్‌ఫోర్స్ ఎలాంటి పాత్ర పోషించిందో ఇప్పుడు పంపిణీలోనూ అలాగే వ్యవహరించాల్సి ఉంది.

# వారణాసిలో బీజేపీ ఓటమి



లక్నో,డిసెంబర్ 6 ప్రజాపాలన: ప్రధాని నరేంద్రమోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్కడి రెండు స్థానాల్లో బీజేపీ ఓటమి పాలైంది. గత పదేండ్లుగా బీజేపీ అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నది. అయితే ఈసారి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) జయకేతనం ఎగురవేసింది. యూపీలోని 11 ఎమ్మెల్సీ స్థానాలకు మంగళవారం ఎన్నికలు జరిగాయి. ఇందులో ఐదు పట్టభద్రుల నియోజకవర్గాలు కాగా, ఆరు ఉపాధ్యాయ నియోజకవర్గాలు. శనివారం నాటికి 9 స్థానాల్లో ఫలితాలు వెలువడగా.. నాలుగింటిలో బీజేపీ, మూడు స్థానాల్లో ఎస్పీ, రెండు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. రెండు స్థానాలకు సంబంధించిన ఫలితాలు ఇంకా వెలువడాల్సి ఉన్నది. అయితే బీజేపీకి కంచుకోట అయిన వారణాసిలో ఎస్పీ గెలుపొందడం కాషాయ పార్టీపై వ్యతిరేకతను తెలియజేస్తున్నదని పరిశీలకులు అంటున్నారు.

## సాగర్ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం గా వ్యూహాలు

### నల్గొండ జిల్లాకు సియం వరాలు




హైదరాబాద్, డిసెంబర్ 6 ప్రజాపాలన:నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య హఠాన్మరణంతో ఖాళీ అయిన ఆ స్థానాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని అధికార టీఆర్ఎస్ పార్టీ అప్పుడే వ్యూహాలు అమలు చేస్తోంది. దుబ్బాకను బీజేపీ ఎగరేసుకుపోవడం, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు తలదించుకొనేలా ఫలితాలు ఎదురుకావడం వంటి పరిణామాలతో ఈసారి నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటాలని టీఆర్ఎస్ కృత నిశ్చయంతో ముందుకు పోతోంది. ఇందులో భాగంగా అప్పుడే వ్యూహ రచన అమలు చేస్తోంది.అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగాహానల్గొండహాజిల్లాకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ క్రమంలో జిల్లా పరిధిలోని ఆయా ఎత్తిపోతల పథకాలకు పరిపాలన అనుమతులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాక, హాలియాలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు కూడా పచ్చ జెండా ఊపింది. మూసీ నదిపై కేశవపురం వద్ద కొండ్రపోల్ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దాని నిర్మాణానికి 75.93 కోట్లు కేటాయించింది. ఈ ఎత్తిపోతల కింద 5,875 ఎకరాలకు సాగునీరు అందనుంది.నాగార్జున సాగర్ ఫోర్ షోర్‌పై నెల్లికల్ ఎత్తిపోతలకు సైతం అనుమతి ఇచ్చారు. 4,175 ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా రూ.72.16 కోట్ల వ్యయంతో ఈ ఎత్తిపోతలకు అనుమతి ఇచ్చారు. చిట్యాల వద్ద బల్నేపల్లి - చంప్లాతండా ఎత్తిపోతల ప్రాజెక్టును రూ.219.90 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. వాడపల్లి ఎత్తిపోతల నిర్మాణానికి కూడా ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దీన్ని రూ. 229.25 కోట్ల వ్యయంతో నిర్మించనుంది. ఏఎంఆర్పీ ప్రాజెక్టు హై లెవన్ కెనాల్, లో లెవల్ కెనాల్ పునరుద్ధరణ కోసం రూ.247.57 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. అంతేకాకుండా నల్లగొండ జిల్లాలోని హాలియాకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. డిగ్రీ కాలేజీ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు. త్వరలోనే డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు సీఎంవో కార్యాలయం అధికారులు ట్వీట్ చేశారు.

# జాతి యావత్తు అంబేద్కర్ స్ఫూర్తి తో కలసి ఉండాలి

## బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి





నరసరావుపేట, డిసెంబరు 06 (ప్రజాపాలన) : జాతి యావత్తు అంబేద్కర్ స్ఫూర్తి తో అందరు కలసి ఉండాలని నరసరావుపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామ కృష్ణ అన్నారు. ప్రపంచ మేధావి,భారతరత్న డా.బి ఆర్ అంబేద్కర్ గారి 64 వ పుణ్యతిథి సందర్భంగా భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నరసరావుపేట పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టిరామకృష్ణ , పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ తన జీవిత మంతా అంటరానితనం నిర్మూలనకు, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయులని అన్నారు. భౌగోళికంగా మనం ఒక దగ్గర చేరి ఉన్నంత మాత్రాన,దాదాపు ఒకే విధమైన ఆచారాలు వున్నంత మాత్రాన, మన దేశం ఏర్పడలేదు. అంతకంటే మించి దేశానికి ప్రాణం అయిన ఏకాత్మతా అంటే మనమంతా ఒకే ప్రజ, ఒకే దేశం అనే భావన వల్ల దేశంగా ఏర్పడ్డామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నార ని అన్నారు. ఆయన అందించిన రాజ్యాంగం ఇదే అందిస్తుంది. అది బలపడాలంటే సోదర భావం పంచాలి. ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం కనబరచాలి. సామాజిక న్యాయం అనే గట్టి నేలను తయారుచేయాలి. దానిపైన శక్తివంతమైన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వారు కలలు కన్నారని, మనదేశంలో వివిధ కులాలు,అంతకంటే మించిన వైవిధ్యం ఉన్నంత మాత్రాన విభేదాలకు,విభజనకు పాల్పడవద్దని ఆయన జాతిని కోరారు. నేడు ఆయన సిద్ధాంతం ప్రకారమే ఏకాత్మతా మానవ వాదం అనే మూల సిద్ధాంతం అనుసరించే భారతీయ జనతాపార్టీ ఆయన ఆశయ సాధనకు కృషిచేస్తుందని అన్నారు. మన ప్రధాని నరేంద్రమోదీ భారత రత్న అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలు భావితరాలకు సజీవంగా ఉండేలా ఆయన స్మారక చిహ్నాలుగా పంచతీర్థాలను ఏర్పాటుచేసి భిన్న వర్గాలు, భిన్న జాతులు నివసించే ఈ దేశంలో సమసమాజ స్థాపనే లక్ష్యం గా పనిచేసి భారత దేశాన్ని ప్రపంచంలో విశ్వగురువుగా తీర్చిదిద్దే క్రమంలో జాతి యావత్తు అంబేద్కర్ స్ఫూర్తితో ఆయనకు మద్దతు గా నిలిచివుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వల్లెపుకృపారావు,కాకుమాను కోటేశ్వరరావు, నాగసరపు బాబు,అమ్మా జిలాని, బీజేపీ బాషా, మిరియాల నాగప్రసాద్, మహిళామోర్చా అధ్యక్షురాలు కాపులపల్లి లక్ష్మీదేవి,బెల్లంకొండ వేణు,శిఖినం అనిల్ ప్రభుదాస్ మరియు ప్రధాన కార్యదర్శి పసుపులేటి సుబ్బారావు పాల్గొన్నారు.

## జొన్నలగడ్డ గ్రామం నందు నెలకొన్న వివాదానికి తక్షణమే పరిష్కారం సూచించిన డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామం నందు నేటి ఉదయం మసీదు స్థలం కేటాయింపు లో నెలకొన్న స్వల్ప పాటి ఉద్రిక్తత ల నేపద్యంలో నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని రోడ్డు పై బైఠాయించిన ముస్లిం సోదరులతో మాట్లాడి ధర్నాను విరమింపచేసి స్థానికులతో పాటుగా స్థలపరిశీలిన చేసిన అనంతరం శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .....ఈ రోజు జొన్నలగడ్డ గ్రామంలో జరిగిన సంఘటన ను తీవ్రంగా ఖండిస్తున్నాం. మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యక్తులను క్షమించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేయటం జరిగింది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా శిక్షిస్తాం. మసీదు నిర్మాణానికి సంబంధించి 2 అడుగులు త్రోవ నిమిత్తం వదిలి నిర్మాణం తక్షణం ప్రారంభించవలసిందిగా సూచించారు. తక్షణం పోలీసులు సమక్షంలో ఒప్పంద పత్రం రాయించి వారికి అంద చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. సంఘటన స్థలంలో ఎటువంటి పందులు కోయకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.

## ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతు తెలిపిన:సిఐటియు నాయకులు



చల్లపల్లి (ప్రజాపాలన): ఢిల్లీలో చేస్తున్న రైతు ఉద్యమానికి మద్దతుగా ఈ నెల 8న తలపెట్టిన భారత్ బందును విజయవంతం కోరుతూ కృష్ణాజిల్లా చల్లపల్లి లో సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు స్థానిక గుంటూరు గుంటూరు బాపనయ్య శ్రామిక భవనం నుండి ఇ ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా బందర్ రోడ్డు కి చేరుకొని సంత బజార్ సెంటర్లో కొద్దిసేపు నిరసన తెలిపారు రైతు ఉద్యమం విజయవంతం కావాలని కేంద్ర ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 8న తలపెట్టిన బంద్ విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా సిఐటియు తూర్పు కృష్ణ ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి కొద్దిసేపు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో లో సిఐటియు మండల కార్యదర్శి గాగరిన్ వాక రామచంద్ర రావు లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## డిసెంబర్ 6.. 'బ్లాక్ డే'-ఎఐడిఅర్ఎఫ్



విజయవాడ ఏలూరు ప్రజా పాలన డిసెంబర్ 6, 'బ్లాక్ డే'గా ఆలిండియా దళిత రైట్స్ ఫోరం ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్ నందు, బస్ డిపో, మరియు కొత్తబస్టాండ్లో మూడు చోట్ల డాక్టర్ అంబేద్కర్ వర్థంతి కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో భారతదేశంలో మానవహక్కులు ప్రసాదించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మృతి వివాదంపై ఏర్పాటు చేయబడిన డిసౌజా కమిషన్ రిపోర్ట్ను బయటకు వెల్లడించాలని మరియు బాబ్రీ మసీదు విధ్వంసం చేసిన దోషులను శిక్షించాలని, అయోధ్య సాకేత్లో తవ్వకాలలో బయటపడిన బౌద్ధ చిహ్నాలను వెంటనే బహిరంగ పరచాలని, డిసెంబర్ 8వ తారీకు భారత్ బంద్ ను జయప్రదం చేయాలని భారతదేశంలో ప్రవేశపెట్టబడిన నల్ల వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలనే నినాదంతో "బ్లాక్ డే" ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలిండియా దళిత రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు రేవులగడ్డ మణిసింగ్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బేతాళ సుదర్శనం కార్యదర్శి పాము రవీంద్రనాథ్, కర్రే అంబేద్కర్, ప్రభుదాస్, ఆర్టీసీ బహుజన్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ నాయకులు నంబూరి రవి, పౌలు, తానికొండ కుమార్ రాజా, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్, విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు మేతర అజయ్, పూలే పెరియార్ అంబేద్కర్, స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విప్పర్తి ప్రసాదు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ అంబేద్కర్ 64వ వర్ధంతి



పెనుగంచిప్రోలు డిసెంబర్ 6 ప్రజాపాలన: పెనుగం చిప్రోలు గ్రామ వైఎస్ఆర్ సీపీ కాకాని హరి ఆధ్వ ర్యంలో ఘనంగా బీఆర్ అంబేద్కర్ 64వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పెనుగంచిప్రోలు లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ గ్రామ పార్టీ కాకాని హరి ఆధ్వ ర్యంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అం బేద్కర్ 64వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘ నంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పెనుగంచిప్రోలు మండలం హెడ్ కోటర్ లోని స్థానిక డౌన్ సెంటర్ భా రత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన కృష్ణా జిల్లా వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఇంజం కేశవరావు దండ వే సిన అనంతరం, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు జ్యోతిరావు పూలే మరియు భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులు అ ర్పించారు, ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి రాష్ట్ర వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ మాజీ జెడ్పిటిసి సభ్యురాలు వేల్పుల పద్మ కుమారి మరియు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి గ్రామ పార్టీ అధ్యక్షులు కాకాని హరి ఆధ్వర్యంలో తూ ర్పు బజార్ నందు గల బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వీరి ఈ కార్య క్రమాన్ని సంబంధించిఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయా లని, ఆయన సమాన హక్కులు కల్పించే విధంగా కృ షి చేసిన ఘనత ఒక్క బీఆర్ అంబేద్కర్కే దక్కు తుం దన్నారు. ప్రతి ఒక్కరూ బీఆర్ అంబేద్కర్ అడుగు జా డల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుకృష్ణా జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇంజం కేశవరావు, పెను గంచిప్రోలు మండల రైతు సలహా చైర్పర్సన్ బెనర్జీ. పెనుగంచిప్రోలు సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి నరస య్య. పెనుగం చిప్రోలు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కంచేటి రమేష్, పెనుగంచి ప్రోలు మండలం మాజీ యూత్ అధ్యక్షుడు రంగిశెట్టి దు ర్గ, కె.వి.ఆర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ గుడిమెట్ల శంకర్,రైతు నాయకులు నల్లపునేని దైవదినం, వి. వెంకటేశ్వరావు,వట్టెం లక్ష్మయ్య, పెనుగంచిప్రోలు మండ ల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నల్లబోతుల వెంకటే ష్, పట్టణ సోషల్ మీడియ కోఆర్డినేటర్ యర్రంశెట్టి నా గబాబు, వైయస్సార్ సిపి బీసీ నాయకులు చేని రాం బాబు, అంగజాల కాశీరాజు, బత్తుల రామారావు, ట్రేడ్ యూనియన్ నాయకులు దేరంగుల శ్రీనివాస్ రా వు,మాజీ సొసైటీ అధ్యక్షులు నల్లపునేని వెంకటనా రా యణ, వైయస్సార్ బిసి సీనియర్ నాయకులు ఆదిమూల నరసింహ రావు. మల్లిడి బాబు, అనిగండ్ల పా డు యూత్ నాయకులు బోశెట్టి త్రినాథ్, ఇటూరి వెం కట్, మరియుఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకు లు వేల్పుల వెంకటరత్నం వేల్పుల రాము, వేల్పుల అజ య్, సర్వేర్ సత్యనారాయణ, గడ్డటీ పెద్దోడు, మరి యు ఎస్టి నాయకులు మరియు బీసీ నాయకులు వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొని ఈ కా ర్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## బిఆర్ అంబేద్కర్కి ఘన నివాళులు:మదర్ ఫాదర్ మెమోరియల్



రాజుపాలెం ప్రజా పాలన :నత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామం లో స్థాపించినటువంటి మదర్ ఫాదర్ మెమోరియల్ ఫౌండేషన్లి చైర్మన్ వేముల ధనుంజయ గోపి లిడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతిలి సందర్భంగా మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14 నా మహారాష్ట్రలోని అంబావాడే గ్రామంలో జన్మించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం వయసు నుండే ఎన్నో బాధలు పడుతూ అడుగడుగునా అవమానాలను ఎదుర్కొంటూ స్వయంకృషి తోటి ప్రజా సమస్యలు పై ఎన్నో పోరాటలు చేసి భారతదేశనికి రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టారు అన్ని అన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షణకునిగా, సంఘసంస్కర్తగా, శాస్త్రవేత్తగా, మహా మేధావిగా పిలువబడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి నివాళు లర్పిసన్తా భారత ప్రభుత్వం లిభారతరత్న అవార్డునులి ఇవ్వడం ఎంతో అభినందనీయం విషయమని అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 నా కన్నుమూశారు అన్ని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి గురించి ప్రతి ఒక్కరు కూడా తెలుసుకోవాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వేముల ధనుంజయ గోపి తెలియజేశారు.

## బాబా సాహేబ్ అంబేద్కర్ కు ఆమంచి ఘన నివాళి



వేటపాలెం, (ప్రజాపాలన): భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 64వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వేటపాలెం సెంటర్లోని బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి స్థానిక మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సమన్వయ కర్త ఆమంచి కృష్ణమోహన్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఒక మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. బాబా సాహేబ్ ఒక కులానికో, మతానికో పరిమితమైన నాయకుడు కాదని, అన్ని వర్గాలకు సమానంగా హక్కులు కల్పించిన ఘనుడని ఆమంచి కొనియాడారు. ఆయన రాజ్యాంగంలో మనకిచ్చిన హక్కులు వల్లే ఈ రోజు భారత దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తోందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలిపించడం వల్లే దళితులు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలు తలెత్తుకు తిరుగుతున్నరన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన కొసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరి శ్రీనివాస్ రావు ,మునగపాటి వెంకటేశ్వర్లు (బాబు), బెంజిమెన్ , నున్నా శివ ప్రసాద్, విజయ్, చల్లా రామ్మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ డివిజన్ కార్యాలయంలో అంబేద్కర్ 64 వ వర్ధంతి



నరసరావుపేట, డిసెంబరు 06 (ప్రజాపాలన) :స్థానిక విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం ప్రపంచ మేధావి, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 64 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగావిద్యుత్ ఉద్యోగులు కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాస బాబు, ఏడీఈలు ఏడుకొండలు, కోటేశ్వర రావు, ఏఈలు సురేంద్ర కుమార్, ఆనంద్ రావు, యూనియన్ నాయకులు యోహాను, డి మన్నెయ్య రమేష్, లక్ష్మయ్య, సురేష్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు,

## వాసవి క్లబ్ వనితా క్లబ్... నిరు పేదలకు చీరల పంపిణీ



కారంపూడి,డిసెంబరు 06 (ప్రజాపాలన) : స్థానిక అంకాలమ్మ గుడి సెంటర్లో శ్రీ వీరాంజనేయ షిరిడీ సాయిబాబా దేవాలయం వద్ద వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో 200 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ వనితా క్లబ్ సభ్యులతో కలిసి నిరుపేద మహిళలకు చీరలు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి వాసవి క్లబ్ వనితా క్లబ్ అండగా ఉంటుందని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామని క్లబ్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత క్లబ్ మరియు ఆర్య వైశ్య సంగం నాయకులు పాల్గొన్నారు.

## వర్గ, మత భేదం లేని సమాజ స్థాపనకు అంబేద్కర్ కృషి



గుంటూరు. ప్రజాపాలన :కుల, మత, వర్గ తారతమ్యాలు లేని జాతి నిర్మాణానికి కృషి చేసిన మహనీయుడు బీఆర్. అంబేద్కర్ అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఆదివారం గుంటూరు పట్టణం, విద్యా నగర్ లోని..ఎంపీ కార్యాలయం నందు అంబేద్కర్ 64వ వర్ధంతి సందర్భంగా శ్రీకృష్ణదేవరాయలు నివాళి అర్పించారు. ఎంపీ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అంబేద్కర్ వెలుగొందారని తెలిపారు. తాను ఎదురుకున్న కుల వివక్ష ..భవిష్యత్తు తరాలకు ఉండకూడదు అనే.. ఉద్దేశంతో అద్భుత మేధా శక్తితో ఉన్నతంగా ఎదిగి రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. దశాబ్దాలుగా దేశ సామాజిక, ఆర్థిక విధానాల నిర్ణేత అని, అంబేద్కర్ మరణం లేని మహా శక్తి అని కొనియాడారు. మహనీయుని కలలు కన్న సమాజం కోసం వైసీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని వర్గాల అభివృద్ధికి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారు అని ఎంపీ తెలిపారు. నేటి యువత అంబేద్కర్ స్ఫూర్తితో నవ సమాజ స్థాపనకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత %స్రజ% కృష్ణా రెడ్డి గారు, దేవెళ్ళ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ కు' డా.చదలవాడ"ఘననివాళి



నరసరావుపేట. ప్రజాపాలన :అక్షరమే శ్వాసగా!అక్షరాన్ని ఆయుధంగా మలిచి!లిలిజ్ఞానాన్ని ప్రపంచంలో దాటించిన!మహోన్నత మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి డా.చదలవాడ అరవింద బాబు ఘన నివాళులర్పించారు. రాజ్యాంగ సృష్టికర్త బి.ఆర్ అంబేద్కర్ గారి 64 వ "వర్ధంతి" సందర్భంగా ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బీ ర్ అంబేద్కర్ చిత్రపటానికి తెదేపా శ్రేణులతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ తెదేపా నేత డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాడమంటే అద్దాలమేడలు రంగులు గోడలు కాదు అని... ప్రతి పౌరుని నైతిక అభివృద్ధి దేశాభివృద్ధి అని చెప్పిన అంబేద్కర్ గారి మాటలు ప్రతి మనిషి అవలంభించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో తెదేపా నేతలు కొట్టా కిరణ్, బందరుపల్లి విశ్వేశ్వరరావు,గూడూరు శేఖర్, చల్లా సుబ్బారావు, పెరికల రాయప్ప, బాలు, సల్మాన్, మాబు, శ్రీను, శ్యం,మల్లీ,జంగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్ర స్వామి, సుబ్రహ్మణ్య స్వామీ వారికి పూజలు పెరలా వెంకట సురేష్



బాపట్ల ప్రజా పాలన :యాజలి గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు పేరాల వెంకట సురేష్ అధ్యర్యంలో ఆదివారం నాగేంద్ర స్వామి, సుబ్రహ్మణ్య స్వామీ వారికి విశేష పూజలు జరిపించారు. ఇ పూజా కార్యక్రమం లో వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షులు దొంతిబోయిన సీతారామి రెడ్డి,పార్టీ నాయకులు మందపాటి పరమానంద కుమార్, పిట్ల వేణు గోపాల్ రెడ్డి, పందరబోయిన సుబ్బా రావు, మాడా శ్రీనివాస రావు,యల్లావుల నాని పాల్గొని పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారత్ బంద్ విజయవంతం కావాలి

### నూతన సాగు చట్టాల రద్దు కోసం రైతులతో కలిసి పోరాడుదాం

### మోడీ ప్రభుత్వం ప్రజాపక్షామా.. కార్పోరేట్ పక్షమా తేల్చుకోవాలి



**మధిర, డిసెంబర్ 6, ప్రజాపాలన :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన నూతన సాగు చట్టాల రద్దును డిమాండ్ చేస్తూ 8న జరిగే భారత్ బంద్‌ను విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని లితెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మందడపు నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఏకపక్షంగా పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదింప చేసుకున్న చట్టాలు రైతుల పాలిటి శాపంగా మారనున్నాయన్నారు. చట్టాలు అమలు జరిగితే రైతులు, రైతు కూలీలు తీవ్రంగా నష్టపోవడంతోపాటు పేద ప్రజలు ఆకలితో అలమటించే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులు ప్రజలకోసం కాకుండా కార్పోరేట్ శక్తులకోసం మాత్రమే పనిచేస్తోందని విమర్శించారు. గడిచిన ఆరేళ్ళ కాలంలో ప్రజలకు మేలు చేసే ఏ చట్టాన్ని కేంద్రం తీసుకురాలేదని, కేవలం ఆదాని, అంబానీ లాం టి పెట్టుబడిదారులను కుభేరులుగా మార్చే నిర్ణయాలు, చట్టాలకు ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. వ్యాపార వాణిజ్య బిల్లు, సేవల ఒప్పందం బిల్లు, నిత్యావసర సరుకుల రవాణా బిల్లులు రైతులకు గుదిబండగా మారను న్నాయన్నారు. రైతుకు గుదిబండగా మారనున్న వ్యవసాయ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పోరేట్ శక్తులకు అనుకూ లంగా దేశంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడానికి, వ్యవయరంగాన్ని పూర్తిగా కార్పోరేట్లకు అప్పజెప్పేందుకు వీలుగా ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ మూజువాణి ఓటుతో బిల్లును పాస్ చేయించుకున్న బిల్లులను వ్యతిరేకిస్తూ 11 రోజులుగా దేశరాజధాని ఢిల్లీలో రైతులు నిర్వహిస్తున్న ఆందోళనకు ప్రజలు అండగా నిలవాలని, అందుకోసం 8న జరిగే బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ ఆలోచన విధానం దేశానికి అత్యావశ్యకం

### అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అశోక్ మహెూర్కార్



**ఆసిఫాబాద్, డిసెంబర్ 6, ప్రజా పాలన :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం దేశానికి అత్యంత ఆవశ్యకమని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ మహల్కార్ తెలిపారు. ప్రపంచ మేధావి, జ్ఞాన సూచిక, భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 64వ వర్ధంతిని అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, పంచ శీల్ జెండా ఎగురవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ ఆలోచన విధానమే ఎప్పటికి దేశ పురోభివృద్ధికి ఆవశ్యకమని, అంబేద్కర్ దార్శనికత ఎంత గొప్పదో ఈ రోజు జరుగుతున్న పరిణామాలకు సైతం రాజ్యాంగములో ఆనాడే వారు రాసిన చాలా గ్రంథాలలో ఉన్న అంశాలే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో లుంబిని దీక్ష భూమి అధ్యక్షులు తిరుపతి దుర్గే, స్వేరోస్ రాష్ట్ర సాంకేతిక కార్యదర్శి చైతన్య కుమార్, స్వేరోస్ జోనల్ అధ్యక్షులు హేమంత్ షిండే, స్వేరో సర్కిల్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్ చునార్ కార్, సెంటర్ కమిటీ సభ్యులు పుల్లయ్య కాంబ్లే, శ్యామ్ రావ్ దుర్గే,తుకారాం, వినేశ్,రాహుల్ ఝూడే, శంకరయ్య దుర్గే, రావుజీ బోర్ కార్, విలాస్, మారుతి దుర్గే,శ్రీనివాస్ దుర్గం,భీం సేనా రాజేశ్వర్ పాల్గొన్నారు.

**కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో**

కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ 64 వర్ధంతి వేడుకలు వాంకిడి మండలంలో ఆదివారం కిరిడి గ్రామంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికార సాధన అంబేద్కర్ లక్ష్యమని తెలిపా రు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, తిరుపతి, అనిల్, లింగ మూర్తి తుకారాం, పెంటు, జీవన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**పిడిఎస్యు ఆధ్వర్యంలో..**

పిడిఎస్యు ఆధ్వర్యంలో అంబేద్కర్ 64వ ఘనంగా నిర్వహించారు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, రాష్ట్ర నాయకులు రెడ్డి చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి బౌరె కళ్యాణ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, నాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో**

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 64వ వర్ధంతి అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం తోనే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. అంబేద్కర్ కలలు కన్నా సమ సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోటవేంకన్న, బీసీ యువజన సంఘం నాయకులు సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేగుంట మహేష్ మాదిగ, గుడిసెల మహేష్, జి నరేష్, ఇప్ప నాగరాజు, మోతే నానయ్య, ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**బీసీ సంఘం ఆధ్వర్యంలో**

ఆసిఫాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 64వ వర్ధంతిని ఆదివారం జిల్లా కేంద్రంలోని బీసీ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పులపోయిన మొండయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమేష్ రూపనార్, బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు కవ్వాల్ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శులు కృష్ణ, సంతోష్, బీసీ నాయకులు తుజల్పూర్ మురళీ గౌడ్, జాడి తిరుపతి, బిసి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరి అమృతమ్మకి ఎమ్మెల్యే నివాళులు



**పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 6 ప్రజాపాలన :** ఖమ్మం నేలకొండపల్లి మండలం మండ్రాజుపల్లి కొత్తూరు గ్రామంలో పాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి గారు ఇటీవల మృతి చెందిన సీనియర్ నాయకులు నెల్లూరి భద్రయ్య గారి మాతృమూర్తి అమృతమ్మ గారి చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం మండ్రజుపల్లి గ్రామంలో ఇటీవలే మృతిచెందిన దోమలు నాగరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య నేలకొండపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కోటి సైదా రెడ్డి నెల్లూరు లీలా ప్రసాద్ వజ్జా శ్రీనివాస రావు చింత నిప్పు సైదులు గంజికుంట్ల వెంకన్న తుమ్మ ఉపేందర్ తోళ్ళ బుచ్చులు తదితరులు పాల్గొన్నారు

# కెవిపిఎస్ దుర్గం దినకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన):** జిల్లా లోని వాంకిడి మండలంలో గల ఖిరిడి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 64 వ వర్ధంతిని కెవిపిఎస్ ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజకీయ విప్లవకారుడు, మానవ హక్కుల ప్రదాత, మహెూన్నత రాజనీతిజ్ఞుడు, భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రి, కుల నిర్మూలన సిద్ధాంతకర్త, స్వేచ్ఛ సమానత్వ, సౌభ్రాత్యం తో కూడిన డాక్టర్ బీహార్ అంబేద్కర్ అని అజ్ఞానం అంధకారం బానిసత్వం తో ఉన్న మన పేద సమాజాన్ని, భారత రాజ్యాంగాన్ని రాసి స్వేచ్ఛ సమానత్వపు వాయువును తీసుకొని సగర్వంగా జీవించడానికి తన జీవితాన్ని పూర్తిగా మన కోసం త్యాగం చేసిన మన జీవితాలకు దారి చూపిన మనందరి ఆదర్శ నీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ సాక్షిగా రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం మనందరం ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు ఇప్ప ప్రసాద్, గోగర్ల తిరుపతి, అనిల్, లింగమూర్తి, తుకారాం, పెంటూ, జీవన్, మురళి పాల్గొన్నారు.

# దుకాణాల సముదాయాన్ని ఎస్సీలకే కేటాయించాలి - మాల మహానాడు




**జగిత్యాల, డిసెంబర్ 06 (ప్రజాపాలన):** జగిత్యాలలోని అన్నపూర్ణ చౌరస్తాలో ఎస్సిల కోసం నిర్మించిన దుకాణాల సముదాయాన్ని ఎస్సిలకె కేటాయించాలని కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం రోజున సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు మాల మహానాడు సంఘం వినతి పత్రం సమర్పించారు. గత 20 సంవత్సారాల క్రితం అన్నపూర్ణ చౌరస్తాలో మున్సిపల్ దుకాణాల సముదాయాన్ని ప్రభుత్వం ఎస్సి షెడ్యూల్ కులాలకు కేటాయించినట్లు లేఖలో పేర్కొన్నారు. దుకాణాల సముదాయాన్ని ఇతర కులస్థులైన బిసి లు వినియోగిస్తున్నారు. తిరిగి దుకాణ సముదాయాలను ఎస్సిలకు కెటింయించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ జిల్లా మీడియా ఇంచార్జి నీరటి గంగాధర్ పట్టణ అధ్యక్షులు కడమండ కమలాకర్ జిల్లా చిట్టిబాబు నీరటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిషన్‌రావుపేట మున్నూరు కాపు సంఘ భవనానికి 4.60 లక్షల నిధులు

### సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**వెల్గటూర్, డిసెంబర్ 06 (ప్రజాపాలన) :** వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామంలో మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ 4.60 లక్షల నిధులు మంజూరి చేసినారు.

నిధులు మంజూ రు చేసినందుకు మర్యాదపూర్వకం గా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్‌రావుపేట గ్రామస్తులు మున్నూరు కాపు సంఘ సభ్యులుకలిసిన కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెరుగు కొమురయ్య, ఎం.పి.టి.సి సప్ప జ్యోతి రాజు, తె.రా.స గ్రామ శాఖ అధ్యక్షులు కుమ్మరి వెంకటేష్, నాయకులు నైనల మల్లారెడ్డి, ఉప్పు మల్లయ్య, నైనాల కొమురయ్య, నైనలా మల్లేష్, తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ 64వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల, డిసెంబర్ 06 (ప్రజాపా లన):** జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తాలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు కోసం రాత్రింబవళ్లు కష్టపడి హక్కులు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహా మేధావి అంబేద్కర్ అని అన్నారు. ఈ సమావేశంలో అంబేద్కర్ జాతీయ కార్యదర్శి ముద్దం ప్రకాష్ బాలే శంకర్ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ దూమల గంగారాం ఓరుగంటి రమణ రావు ఒద్దినేని హరిశరణ్ రావు వివిధ దళిత సంఘాల నాయకులు పార్టీల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి తుమ్మల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 6 ప్రజాపాలన :** అశ్వారావుపేట నియోజకవర్గం, అన్నపురెడ్డిపల్లి మండలం, అబ్బుగూడెం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు కొత్తూరు.వెంకటేశ్వరరావు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి తుమ్మల.నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్,దమ్మపేట జడ్పీటీసీ పైడి. వెంకటేశ్వరరావు,శరత్ కుమార్, ఎంపీటీసీ కృష్ణ రెడ్డి, జంగాల.ఉమ, హరీష్,పెద్దవరపు.నాగరాజు,గ్రామ అధ్యక్షులు పానుగంటి. రాఘవులు, స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్ విలేకరుల సమావేశం

### బిజెపి కాంగ్రెసుపై మండిపడ్డ మంత్రి



**జగిత్యాల, డిసెంబర్ 6 (ప్రజాపాలన) :** జగిత్యాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి నాయకులు తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేశారని మండి పడ్డారు. బిజెపి మతల పేరిట ఉసిగొల్పి తప్పుదారి పట్టిస్తున్నారని జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి కి కొన్ని సీట్లు వస్తే ఆగుతాలేరని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బాధితులకు 25 వేల చొప్పున ఎప్పుడు డబ్బులు ఇస్తారో డేటు పిక్స్ చేయాలని బండి సంజయ్ పై ధ్వజమెత్తారు. బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సింగిల్ డిజిట్ ఇచ్చిన కుడా బుద్ధిరాలేదని వ్యంగ్యంగా మాట్లాడారు.

# స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ చందును సన్మానించిన - మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల, డిసెంబర్ 6 (ప్రజాపాలన):** ఆదివారం రోజున కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా వెల్లటూరు మండలం గుల్లకోట గ్రామంలో జనంకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు లింగంపల్లి చందును సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఘనంగా సన్మానించారు. ఉచిత గురుకుల మరియు మోడల్ స్కూల్ కోచింగ్ సెంటర్ ద్వారా ఎంపికైన 32 మంది విద్యార్థిని విద్యార్థులను మంత్రి అభినందించారు.

# అంబేద్కర్ 64వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి





**మెట్‌పల్లి, డిసెంబర్ 6 (ప్రజా పాలన):** మెట్‌పల్లి మండలంలో పలు గ్రామాల్లో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 64వ వర్ధంతి పునస్కరించుకొని అంబేద్కర్ గారి విగ్రహాన్ని కి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆత్మకూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ చౌట్పల్లి లావణ్యఅంజయ్య, ఉపసర్పంచ్ నెరళ్ల శ్రీధర్, ఎమ్ పి టిసి తుమ్మల పుష్ప రాజారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది అంబేద్కర్ యూత్ సభ్యులు అందరూ కలసి నివాళులర్పించారు. అలాగే పెద్దపూర్ గ్రామపంచాయతీ సిబ్బంది, మెట్ పల్లి జడ్పిటిసి కాటిపల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ కోరేప్ రవి, ఉపసర్పంచ్ తెలుకంటి గంగాధర్, ఎమ్ పి టి సి తెలుకంటి శంకర్,అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బుదుత గోపి, యూత్ సభ్యులు ఘన నివాళులర్పించారు.

## డా. బి. ఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళి



**కొల్చారం, డిసెంబర్ 6 (ప్రజపాలన) :** మండల కేంద్రంలోని ఎనగండ్ల గ్రామంలో రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీనవర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ 64 వ వర్ధంతి సందర్భంగా క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం ఎంపీపీ కాశీ మంజులనాథ్ ,గ్రామ సర్పంచ్ వీరా రెడ్డి,ఉప సర్పంచ్ సుమలత బాబు,మరియు క్రాంతి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో..



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 64 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ (టీఎస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండల కేంద్రంలో ముఖ్యఅతిథి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోదుగు రామకృష్ణ ఘన నివాళులు అర్పించారు. జూలూరుపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ 24 వ వర్ధంతి ఈ కార్యక్రమానికి అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ (టీఎస్ )జిల్లా అధ్యక్షులు మోదు గు రామకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత అణగారిన కులాలకు మహనీయుడు మహాత్ముడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కారు ఎస్సీ ఎస్టీ బిసి ఓసి మైనార్టీల కులాలకు సమ న్యాయం చేశారు ఈ యొక్క కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు మంద సురేష్ జిల్లా కార్యదర్శి పోతురాజు నాగరాజు, మోదుగు మణికుమార్ ఎలకపల్లి నరేష్ నారా పోవు చిన్న నరసింహారావు మందా రమేష్ మంద దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో కమిషనర్ ప్రత్యేక పూజలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం టౌన్ ప్రజా పాలన :** భద్రాద్రి హరి హర క్షేత్రం అయ్యప్పస్వామి దేవాలయంలో స్టేట్ .ఆర్. టి .ఐ .కమిషనర్ డాక్టర్ శంకర్ నాయక్ ప్రత్యేక పూజలు. భద్రాద్రి హరి హర క్షేత్రం అయ్యప్పస్వామి దేవాలయం ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం లను తెలంగాణ స్టేట్ ఆర్. టి. ఐ.కమిషనర్ డాక్టర్ శంకర్ నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బాదంపూడి సాంబ శివ శర్మ శంకర్ నాయక్ కి ఆలయ సాం ప్రదాయ ప్రకారం శాలువా కప్పి స్వాగతం పలికారు ఆలయ చరిత్రను విశి ష్టతను ఆయనకు వివరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని కోవిడ్ 19 నేపద్యంలో స్వాములు భక్తులు సామాజిక దూరం పాటించి మాస్కులు ధరించాలి అని సూచనలు చేశారు ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## 8న జరుగు భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం, ప్రజా పాలన :** 8 న బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకు వచ్చిన చట్టం లను రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లే మూడు చట్టాలు రద్దు చేయాలని అఖిలపక్షం రాజకీయ పార్టీలు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్. సీపీఎం మండల కార్యదర్శి తానం రవీందర్. న్యూ డేమోక్రసి మండల కార్యదర్శి కల్లూరి కిషోర్. కాంగ్రెస్ మండల నాయకులు పుష్పలా హనుమంతు .మండల ప్రజలకు వర్తకులకు. ప్రభుత్వ అధికారులకు. పెట్రల్ బంక్. హెూటల్స్. బ్యాంక్‌లకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రైతు లకు సాంఘీభావం అందరూ తెలియచేస్తూ బంద్ లో అందరూ భాగస్వాములై అదే విదంగా మండలంలోని ప్రజా సంఘాలు.కుల సంఘాలు.కార్మిక సంఘాలు కూడా రైతుల పోరాటానికి మద్దతు తెలపాలని కోరారు. ఉదయం 6 గంటల నుంచి బంద్ జరుగనున్నది . 7 వ తేదీ న కొవ్వొత్తుల ర్యాలీ. 8 న ట్రాక్టర్లుతో రైతులు భారీ ఎత్తున ర్యాలీ ఉంటుంది.కాబట్టి ప్రతి రైతు బిడ్డ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పోతుగంటి లక్ష్మణ్. కుంజ కృష్ణ. రామారావు. వుకంటి రవి. నరాటి రమేష్. మాజీ సర్పంచ్ గడ్డము వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఏజెన్సీ దళిత సేవా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**అశ్వారావుపేట ప్రజా పాలన :** అశ్వారావుపేట పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి 64వ వ వర్ధంతి పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ ,దళిత సేవా సంఘాలు వేరువేరుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గా ఆయన సేవలను గా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొల్లేటిప కీరయ్య, నార్ల పాటి సత్యం జి అశోక్ దళిత సేవా సంఘం నాయకులు చీకటి వెంకటయ్య మామిడి కృష్ణయ్య గొల్ల మంద పెంటయ్య పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**600 కోట్లతో 2604 రైతు వేదికలు నిర్మాణం**

**వికారాబాద్ జిల్లాలో 21 కోట్ల 34 లక్షల రూపాయలతో 97 రైతు వేదికల నిర్మాణాలు**

**వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 (ప్రజాపాలన) :** వికారాబాద్ నియోజకవర్గము మోమిన్ పేట్ మండల కేంద్రం, వికారాబాద్ మండలంలోని నారాయణపూర్, ధారూర్ మండలం కేరెల్లి గ్రామాల్లో రైతు వేదికలను ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి సబిత రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, వికారాబాద్ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యా మౌళిక సదుపాయాల చైర్మన్ నాగేందర్ గౌడ్,జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ఇరిగేషన్ సలహాదారులు పెంటారెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, వ్యవసాయ శాఖ జేడీ గోపాల్, ఎంపీపీ విజయలక్ష్మి హన్మంత్ రెడ్డి, జడ్పీటీసీ సుజాత వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ సొసైటీ చైర్మన్లు రాములు, సత్యనారాయణ రెడ్డి, రైతు బంధు కో ఆర్డినేటర్ లు రాం రెడ్డి, వెంకట్ రెడ్డి, ఏఓ జ్యోతి, సర్పంచ్‌లు నరసింహ్మా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కవిత, విజయ లక్ష్మి, అనిత, ఎంపీటీసీ లు శ్రీనివాస్, రవీందర్, లక్ష్మీ తదితరులు హాజరయ్యారు. వికారాబాద్ జిల్లాలో మూడు రైతు వేదికలను రైతులకు అంకితం చేశారు. విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..600 కోట్లతో తెలంగాణ వ్యాప్తంగా 2604 రైతు వేదికలను నిర్మిస్తున్నారన్నారు. 22 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు వేదికలను అతి స్వల్ప కాలంలో నిర్మాణాలు పూర్తి చేయటం జరిగిందన్నారు. వికారాబాద్ జిల్లాలో 21 కోట్ల 34 లక్షల రూపాయలతో 97 రైతు వేదికల నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. త్వరగా పూర్తి చేయించడంలో చొరవ చూపిన కలెక్టర్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. రైతు బాంధవునిగా, రైతు బందువుగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమం కోసం పాటు పడుతున్నారని కొనియాడారు. వ్యవసాయంపై సమగ్ర వివరాలు, అనుక్షణం సమీక్షలు నిర్వహిస్తున్న మాని తెలిపారు. రైతుకు ఏ సమస్య వచ్చిన రైతు వేదికకు రావాలని సూచించారు. రైతు సంఘటితం అయితేనే రైతులు బాగు పడతారని, తాము పండించిన పంటకు తామే ధర నిర్ణయించే స్థాయికి రైతు ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అని గుర్తు చేశారు. ఇంటర్నెట్, వీడియో కాన్ఫరెన్సు హాల్ లాంటి అధునాతన సౌకర్యాలతో రైతు వేదికల నిర్మాణాలు ఉందిట్లుయన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు రైతు వేదికల ద్వారా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండిరైతులకు సలహాలు,సూచనలు ఇస్తారని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు బంధుతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు. రైతుకు భరోసా ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అభినందనీయులు అన్నారు. వ్యవసాయంపై గంటల తరబడి చర్చలు చేసి అనేక మంచి నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందని పేర్కొన్నారు. ః పంటలకు గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మొక్కజొన్నలకు కూడా మద్దతు ధర ప్రభుత్వం ఇచ్చిందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ లాగా పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్ట్ ద్వారా వికారాబాద్ ప్రాంతానికి త్వరలో సాగునీరు వస్తుందని తెలిపారు. కేంద్రం రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలి అని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతు లాక్ డౌన్ చేస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మానవ జాతి ఊపిరి పోతుందన్నారు. మానవ జాతి మనుగడ కష్టంగా ఉంటుంది అన్నారు. రైతాంగ స్థితిగతుల మీద ఒక్కొక్క రంగంపై సమగ్ర విశ్లేషణ చేసి నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వం టిఆర్ఎస్ అని గుర్తు చేశారు. వ్యవసాయ ముఖ చిత్రం మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమం జరిగింది మన నీళ్ల కోసమే అని తెలిపారు. 140 మెగావాట్ల కెపాసిటీ ఉన్న ఎత్తిపోతల పథకం ఎక్కడ లేదని గుర్తు చేశారు. కేరెల్లి గ్రామానికి చెందిన పెంటారెడ్డి లాంటి ఇరిగేషన్ నిపుణులు తెలంగాణకు ఉన్న గొప్ప సంపద అన్నారు. ఎన్నికలు సాధారణమే, గ్రేటర్ లో ఏర్పడేది టిఆర్ఎస్ మేయర్ అని పేర్కొన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ బీజేపీ ని రెండు మూడు సీట్లకు పరిమితము చేసినపుడు అపుడు సిగ్గుగా అనిపించలేదా అని ఎద్దేవా చేశారు. కొన్ని సీట్లు తగ్గిన ఎలాంటి ప్రభావం ఉండదు అన్నారు. నియంత్రిత సాగుతో తెలంగాణ లో రైతులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతు వేదికలు రైతుల దేవాలయాలు అని ప్రశంసించారు. వ్యవసాయాన్ని ఆధునిక దిశగా మార్చి, అధిక దిగుబడులు వచ్చేలా, తద్వారా రైతులు ఆర్థికంగా ఎదిగి రైతును రాజు చేయాలని కృషి చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు. కోటి మంది రైతులు, వేల ట్రాక్టర్లు ఢిల్లీ వచ్చాయి అయిన జాతీయ మీడియా చూపించటం లేదని దెప్పిపొడిచారు. రైతాంగం ఇచ్చిన బంద్ పిలుపు, ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదన్నారు. ఈ నెల 8న జరిగే బంద్ లో ప్రజలకు ఇబ్బంది లేకుండా జాతీయ రహదారులు దిగ్బంధం చేస్తాం అన్నారు. ఇప్పటికే రైతుల బంద్ కు మద్దతు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. సాయంత్రం పూర్తి వివరాలు వెల్లడిస్తాం అన్నారు. 2లక్షల 75 వేల కోట్ల కార్పొరేట్ అప్పులు మాఫీ చేసిన కేంద్రం రైతు గోడు వట్టించుకోరా అని ప్రశ్నించారు. రైతులు చేసిన ఏ ఉద్యమం విఫలం కాలేదు, రైతు ఉద్యమంతో మోడీ ప్రభుత్వ పతనం ప్రారంభం అయ్యింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి రైతులను మోసం చేస్తుందని గుర్తు చేశారు. రైతులపై ఆంక్షలు పెట్టడం సరికాదని సూచించారు. తెలంగాణలో పండే పంటలపై చిన్నచూపు చూస్తున్న కేంద్ర ప్రభుత్వం మంచిది కాదని హెచ్చరించారు. కేంద్రానికి వ్యాపారం తప్ప వ్యవసాయం అంటే పడటం లేదని విమర్శించారు. వ్యవసాయంపై అనేక రంగాలు ప్రభావితము అవుతాయి.

## డాక్టర్ బిఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



**పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 6 ప్రజాపాలన :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంద్రజుపల్లి గ్రామంలో స్వాతంత్ర సమర యోధులు భారత రాజ్యాంగం నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబే ద్కర్ 64వ వర్ధంతి సందర్భంగ పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రడ్డి నేలకొండపల్లి మండలం మంద్రజుపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటిం చిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి టిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య సి డి సి మాజీ చైర్మన్ నెల్లూరు లీలా ప్రసాద్ పాల్గొని నివాళులర్పించారు

## రాజ్యాంగ నిర్మాతకి ఘనంగా నివాళులు



**పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 6 ప్రజాపాలన :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంద్రజుపల్లి గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు భారత రాజ్యాంగం నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 64 వ వర్ధంతి సందర్భంగా మంద్రజుపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పలువురు దళిత నేతలు గంజికుంట్ల వెంకన్న తోళ్ళ బుచ్చులు తుమ్మ ఉపేందర్ ఎస్.కె హుస్సేన్ బి పల్లె పోగు నగేష్ గంజికుంట్ల కృష్ణయ్య చెవుల శ్రీను వీరబాబు ఉన్నారు.

## రఘుపతి రెడ్డి దశ దిన కర్మలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, డిసెంబర్ 06 ప్రజా పాలన :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ అన్నపురెడ్డిపల్లి మండల పరిధి రాజపురం ఉప సర్పంచ్ , మలిదశ ఉద్యమ నాయకుడు బండి. రఘుపతి రెడ్డి కుటుంబాన్ని ఆదివారం స్వగ్రామం రాజపురం గ్రామానికి వెళ్లి రఘుపతి రెడ్డి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి తుమ్మల. నాగేశ్వరరావు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ఉమ్మడి చంద్రుగొండ మండలంలో టిఆర్ఎస్ జెండాను భుజానికెత్తుకుని ముఖ్యమంత్రి ఏ పిలుపునిచ్చిన శిరసావహించి పార్టీ కోసం నిరంతరం కృషి చేశారని హర్షం వ్యక్తం చేశారు. మండలంలో ఏ కార్యక్రమైన విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ పరామర్శించారు. అశ్వరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే తాటి .వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అన్నపరెడ్డిపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిన పల్లి సుధాకర్ రావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

## ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం :** నవ భారత రాజ్యాంగ నిర్మాత–భారతరత్న డా.బి ఆర్ అంబెడ్కర్ 64 వ వర్ధంతి వేడుకలను బోయినపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా విచ్చేసిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మండల కేంద్రంలో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా మలిచి కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన ఓ.. మహెూన్నతుడా.. నీకు ఇవే మా ఘనమైన నివాళులు. దేశంలో బడుగు బలహీన వర్గాలకు–బహుజనులకు విద్యా,ఉద్యోగ,రాజకీయ రిజర్వేషన్లతో పాటు ఓటు హక్కు ప్రాథమిక హక్కులను కల్పించిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. కుల వివక్షత సామాజిక ఆర్థిక అణిచివేత అత్యాచారాలకు గురవుతున్న జాతుల కొరకు రాత్రనక పగలనక శ్రమించి తన జీవితాన్ని ధారపోసి భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి ఆశయాల కొరకు మనమంతా కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్,స్థానిక జడ్పీటీసీ,ఎంపీటీసీ,జంగాల. ఉమ, పానుగంటి. రాఘవులు, లాలు, రమేష్,రాంబాబు,,పుల్లయ్య, తదితరులు హాజరయ్యారు.

## మలిదశ ఉద్యమకారునికి ఘనంగా నివాళి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట, డిసెంబర్ 6 (ప్రజాపాలన) :** నియోజకవర్గం, అన్నపురెడ్డిపల్లి మండలం, రాజపురం గ్రామంలో, మలిదశ ఉద్యమకారుడు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు కీ.శే. బండి రఘుపతి రెడ్డి పెద్దకర్మ కార్యక్రమా నికి హాజరై ఘన నివాళులర్పిస్తున్న, అశ్వారావుపేట టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జారే ఆదినారాయణ. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, బాలవెంకటరెడ్డి, హరీష్, స్థానిక నాయకులు హాజరయ్యారు.

## నిరుపేద వృద్ధకుటుంబానికి చేయూత





**మధిర, డిసెంబర్ 6, ప్రజాపాలన :** వికాస తరంగిణి మధిర శాఖ (చిన్న జీయర్ స్వామి ట్రస్ట్) ఆదివారం ఉదయం ఏడు గంటల కు మధిర పట్టణములో వికాస తరంగిణి ఆధ్వర్యంలో అధ్యక్షులు కుంచం కృష్ణారావు తనయుడు కుం చం సాయి భరత్ గుప్తా (ఆస్ట్రే లియా) ఆర్థిక సహకారంతో నిరుపేద వృద్ధ కుటుంబానికి రగ్గులు, నూతన వస్త్రములు అందించడం జరిగినది. ఈ సందర్భంగా కుం చం కృష్ణారావు మాట్లాడుతూ శీతా కాలమును పురస్కరించుకొని త్వర లోనే మధిర పట్టణములో వికాస తరంగిణి ఆధ్వర్యంలో వృద్ధులకు యాచకు లకు రగ్గులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## త్వరలో పేదలకు బ్యాగులు పంపిణీ



**మధిర, డిసెంబర్ 6, ప్రజాపాలన :** ఇంటికి చెట్టు – ఇంటిల్లిపాదికి ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడుదాం–ప్లాస్టిక్ నివారిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుంటూ దాని పరిరక్షణలో భాగంగా మన జీవనశైలిలో అనునిత్యం అత్యంత అవసరమైన సంచులు కొరకు,పంపిణీ నిమిత్తం ఆర్థికంగా చేయూత నిచ్చి సహకరించిన వారు దాతలు పబ్బతి వెంకట మోహన్ అండ్ బ్రదర్స్, పసురా కంపెనీ , హైదరాబాద్, వారు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేసినందుకు మధిరసేవాసమితి వారితరఫున హృదయపూర్వకఅభినందనలు తెలియజేశారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళి



**మధిర, డిసెంబర్ 6 (ప్రజాపాలన) :** మధిర కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం (కేషవభవన్)లో మహనీయుడు భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సూరం సెట్టి కిషోర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని. అంబేద్కర్ దళితుల పై అంటరానితనాన్ని, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ గారికి నివాళులు అర్పిస్తునం అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసూరం శెట్టి కిషోర్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవి, సర్పంచ్ చిట్టిబాబు, పట్టణ మైనార్టీ సెల్ నాయకులు షేక్ జహంగీర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్ రెడ్డి. ఐ ఎన్ టి యు సి మండల పట్టణ అధ్యక్షులు కోరంపల్లి చంటి, బాజీ ,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, బొమ్మ కంటి హరిబాబు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్యా, ఆదిమూలం శ్రీనివాసరావు,అద్దంకి మంజీర, రహీం, కోట డేవిడ్,శీను మొదలగు వారు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిద్దాం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 (ప్రజాపాలన) :** అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించి భావితరాలకు ఆదర్శంగా నిలుద్దామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, జెడ్పి చైర్ పర్సన్ సునీతా రెడ్డిలు సంయుక్తంగా తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ముందు భాగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 64వ వర్ధంతిని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురై బీద రికాన్ని ఎదుర్కొంటూ స్వయం కృషితో, స్వీయ ప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవి

### ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి

అలంకరించారన్నారు. జడ్పి చైర్ పర్సన్ సునీత రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల దైవం, ప్రపంచంలోనే అత్యున్నమైన రాజ్యాంగాన్ని మన దేశానికి ప్రసాదించిన నాయకుడు భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలిచినప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి చిగుళ్ల పల్లి మంజుల రమేష్, ఏఎంసి చైర్మన్ విజయ్ కుమార్, శివారెడ్డి పెట్ పిఎసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, శివారెడ్డి పేట్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డమీది పాండు ముదిరాజ్, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, పట్టణ కోశాధికారి మాలె లక్ష్మణ్, కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్ పాష, గోపి, నాయకులు పాల్గొన్నారు.

## సొంత ఇంట్లో మహాజ్ఞాని గురించి పిల్లలకు చెప్పడం



**బాలాపూర్ : ప్రజాపాలన న్యూస్ :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ కార్పొరేటర్ బాలు నాయక్ తన నివాసంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావాలు ఆశయాలు గుర్తు చేసుకున్న కార్పొరేటర్ 64వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ తన ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులందరికీ పిల్లలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాజ్ఞాని వారి ఘనత ప్రపంచం మొత్తం ఆవరించి ఉందనీ పిల్లలకు చెప్పారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ, ప్రజాపాలన :** మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో అనారోగ్యంతో మొగిలిపాక చిన్న రామక్క మరణించిన వారి కుటుంబానికి పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం మండల టిఆర్ఎస్ నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బిమానబోయిన భిక్షపతి, ఉపసర్పంచ్ నర్సింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ జె బుచ్చయ్య,మాజి ఎంపిటీసీ శ్రీలత రమేష్,మాజీ సర్పంచ్ శంకరయ్య,ప్రధాన కార్యదర్శి నవీన్,శమంత్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**బాలాపూర్, ప్రజాపాలన న్యూస్ :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తోట యెట్ట రెడ్డి గార్డెన్స్, నాదర్ గుల్‌లో ఎం బి సి అధ్యక్షులు చేరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం ఇంచార్జ్ శ్రీ.అందేలా శ్రీరాములు, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కొలను శంకర్ రెడ్డి, హాజరయ్యారు. బడఉగపెట్ కార్పొరేషన్ లోని 29వ డివిజన్‌లోని వివిధ పార్టీలకు సంబంధించిన 50 మంది కార్యకర్తలు భాజపా పార్టీలో జాయిన్ కావటం జరిగింది. రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి నూతనంగా జాయిన్ అయిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి నేతలు మాట్లాడుతూ... అదేవిధంగా దుబ్బాక మరియు జిహెచ్ఎంసి లో భాజపా ఘనవిజయం సాధించిన సందర్భంగా సమిష్టి కృషితో పని చేస్తే రాబోవు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని చెప్పటం జరిగింది. రాబోవు నాగార్జున సాగర్లో ఎమ్మెల్యే ఎన్నికల్లో విజయ కేతనం ఎగరేయ లని కార్యకర్తలకు దిశ నిర్దేశమ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సామ సంజీవరెడ్డి ,గడ్డంవెంకటేష్ ,ఏనుగు రాం రెడ్డి ,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సుజాత ,జిల్లానాయకులు మద్ది రాజశేఖర్, మాజీ సర్పంచ్ నడికడి యాదగిరి, భాస్కర్ రెడ్డి,శురాకర్ణ రెడ్డి, బడం గ్ పేట్ కార్పొరేషన్ పదాదికారులు, వివిధ మోర్చల పదాదికారులు, కార్పొరేటర్స్, నిమ్మల సునితా శ్రీకాంత్, తోట శ్రీ దర్ రెడ్డి, రామోజీ అమిత శ్రీ శైలం చారి, గూడెపు ఇంద్రసేన్, బంగారు అనితా ప్రభాకర్, రామిడి మాధురి. వీరకర్ణ రెడ్డి, జెనిగె పద్మ అయిల య్య, దడిగె శంకర్,బ్యాంక్ డైరెక్టర్లు మరియు కార్య కర్త సోదర సోదరి మణులు పాల్గొన్నారు.

## ఘనంగా 64వ వర్ధంతి వేడుకలు



**వలిగొండ ప్రజాపాలన :** మండల కేంద్రంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోల్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో తొర్రూర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి మాట్లాడుతూ ప్రపంచ మేధావి,భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ,ఎస్టీ, బిసి మరియు ముస్లిం మైనారిటీల కొరకు ఎన్నో పోరాటాలు చేసి కలం అనే ఆయుధం ద్వారా 16 డిగ్రీలు సాధించి బహుజనులు అంతా రాజకీయ చైతన్యవంతులు కావాలని, శక్తి వంతమైన ఓటు అనే హక్కుని కలిగించి ఆ ఓటుని నీ కొరకు నీ వాళ్ళ కొరకు డబ్బుకి అమ్ముడు పోకుండా నిజాయితీగా వేసి మీ హక్కుని మీరు సాధించుకోవాలని,కోరిన ఆయన కలలను మనం నిజం చేయాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుడు క్రిస్టఫర్ ప్రజా సంఘాల నాయకులు దుబ్బ దానయ్య,రామకృష్ణ, జై కుమార్,యాదగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో 8న భారత్ బంద్



**మధిర, డిసెంబర్ 6, ప్రజాపాలన :** మధిర కేంద్రం ప్రవేశపెట్టిన రైతు బిల్లులకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు గత కొద్దీ రోజులుగా చేస్తున్న పొరటంకు మద్దత్తుగా ఈ రోజు అఖిలపక్షం ఆధ్వర్యంలో 8వ తేదీన తలపెట్టిన భారత్ బంద్ సబ్బండ వర్గాల ప్రజలు వ్యాపారులు విద్యాసంస్థలు అన్నిరకాల వ్యాపారులు తమ సముదాయాలను మూసి బంద్‌కు సంపూర్ణ సహకారం అందించాలని మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అఖిల పక్షం సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్స్ అధ్యక్షుడు శురంశెట్టి కిషోర్ సీపీఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు సీపీఎం పట్టణ కార్యదర్శి శీలం నర్సింహారావు కిసాన్ సెల్ల్ అధ్యక్షుడు దుంపా వెంకటేస్వరరెడ్డి ఎస్సీసెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ఐఎన్‌టీయూసీ మండల టౌన్ అధ్యక్షులు కోరంపల్లి చంటి ఎస్‌కే బాజి సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు మాజీ సర్పంచ్ లు కర్నాటి రామారావు బొమ్మకంటి హరిబాబు కోటడేవిడ్ ఆదిములం శ్రీను ఎండీ రహీం చక్రి సీపీఎం మండల కార్యదర్శి మంద సైదులు పగిడికంటి మురళి డీవైఎఫ్ఐ నాయకులు మద్దాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర రెస్క్యూ టీంను వరించిన తెలంగాణ సేవారత్న అవార్డు



**మధిర, డిసెంబర్ 6, ప్రజాపాలన :** వరంగల్ లో.. కన్నతల్లి సేవ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో. లితెలంగాణ సేవ రత్నలి అవార్డు.. ను వరంగల్ తూర్పు శాసనసభ్యులు. నన్నపనేని నరేందర్ గారు. మరియు అతిథుల సమక్షంలో.మధిర రెస్క్యూ టీం లీడర్ దోర్నాల రామకృష్ణకు. నిస్సి హరిణి కు.. మల్లికార్జున్ కు అందజేయడం జరిగింది.. దోర్నాల . రామకృష్ణ కు సేవా రత్న అవార్డు అందజేయడం పట్ల వారి నిజమైన సేవకు గుర్తించిన అరుదైన అవార్డుగా మధిర ప్రజలు అభినందించారు..రామకృష్ణ మాట్లాడుతూ మధిర ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ మధిర రెస్క్యూ టీంకు ఉండాలని.. త్వరలో మతిస్థిమితం లేని వారికి అనాథ లకు. వృద్ధులకు. అనాథఆశ్రమం మన మధిరలో ఏర్పాటు చేయుటకు.. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు రాజ్యాంగ కర్త పూలమాలలతో నివాళులర్పించారు



**బాలాపూర్ : ప్రజాపాలన న్యూస్ :** ఆదివారం నాడు చల్లా నరసింహ రెడ్డి డిసిసి అధ్యక్షులు భారత రాజ్యాంగ రూపకర్త డా. బీ.అర్. బాబా సాహెబ్ భీంరావ్ అంబేద్కర్ గారి 64వ వర్ధంతి సందర్భంగా రాజ్యాంగ రూపకర్త ఫోటోకు ఫ్లులమాలలు సమర్పించి నివాళులు అర్పించినారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో. గాంధీబవన్. నాంపల్లి. ఐక్యత కోసం భారతదేశంలో అతని భావజాలం ఇప్పటికీ కొనసాగుతోంది, దాన్ని మనమందరం కోనసాగించాల్సిన ఆవశ్యకతవుందన్నారు. మత శక్తులు విభజన చేయడానికి ప్రయత్నించినప్పటికీ తుది విజయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ది అవుతుందిని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవగోని కృష్ణ డిసిసి సెక్రెటరీ తో పాటు,మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ 18 వ డివిజన్ కార్పొరేటర్ చల్లా బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నిమ్మల వెంకటేష్ గౌడ్, విజయ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన గెల్ల సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో.ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| తల్లనారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | కొల్చారం | 9912532909 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |

## బ్యాచిలర్ విడుదల విషయంలో క్లారిటీ ఏది




అఖిల్ కెరీర్ ఏ ముహూర్తాన మొదలు పెట్టాడో కాని అన్ని ఉన్నా ఏదో అన్నట్లుగా ఆయన ప్రతి సినిమా ఏదో ఒక ఇబ్బంది ఎదుర్కొంటుంది. మొదటి మూడు సినిమాలు నిరాశ పర్చాయి. నాల్గవ సినిమా 'మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్' బొమ్మరిల్లు స్థాయిలో ఉంటుందని అక్కినేని అభిమానులు వెయిట్ చేస్తున్న సమయంలో కరోనా కారణంగా సినిమా ఆలస్యం అవుతుంది. ఈ ఏడాది ఆరంభంలో అనుకున్న సినిమా కాస్త వచ్చే ఏడాది ఆరంభంలో కూడా వచ్చే అవకాశం కనిపించడం లేదు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో రూపొందుతున్న ఈ సినిమా విడుదల విషయంలో స్పష్టత కరువయ్యింది. సినిమా షూటింగ్ దాదాపుగా ముగిసింది. అఖిల్ కు జోడీగా పూజా హెగ్డే నటిస్తున్న ఈ సినిమాపై మొదటి నుండి అంచనాలు భారీగా ఉన్నాయి. కాని సినిమా ఆలస్యం అవుతున్నా కొద్ది సినిమా గురించి జనాలు మాట్లాడుకోవడం మానేశారు అనిపిస్తుంది. సినిమా విడుదల సమయంలో మళ్లీ హడావుడి ఉంటుందా లేదా అనేది చూడాలి. ఈ సినిమా విడుదల ఎప్పుడు అనే విషయంలో క్లారిటీ లేకపోవడంతో ప్రమోషన్ విషయంలో కూడా మేకర్స్ ఎక్కువగా అగ్రెసివ్ గా ఉండటం లేదు. కరోనా కారణంగా ఈ ఒక్క సినిమానే కాకుండా ఇంకా పలు సినిమాలు విడుదల వాయిదా పడటంతో వాటిని గురించి మాట్లాడుకోవడం మానేశారు. సంక్రాంతికి అంటూ మొన్నటి వరకు అనుకున్నా కూడా ఇప్పుడు మాత్రం సమ్మర్ అంటూ వార్తలు వస్తున్నాయి. అసలు విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది.

## బిబి స్టేజీపై మళ్లీ కనిపించేందుకు ఎన్టీఆర్ ఒప్పుకున్నాడా?



తెలుగు బిగ్ బాస్ మొదటి సీజన్ కు ఎన్టీఆర్ హోస్ట్ గా వ్యవహరించిన విషయం తెల్సిందే. ఎన్టీఆర్ తర్వాత రెండవ సీజన్ కు నాని హోస్టింగ్ చేశాడు. మూడు మరియు నాల్గవ సీజన్ లకు నాగార్జున హోస్టింగ్ చేశాడు. మూడవ సీజన్ ఫినాలే ఎపిసోడ్ కు చిరంజీవిని నాగార్జున గెస్ట్‌గా వచ్చాడు. ఈ సీజన్ ఫినాలే గెస్ట్ విషయంలో గత కొన్ని రోజులుగా చర్చనీయాంశం అవుతుంది. పలువురు స్టార్స్ ను ఫినాలే ఎపిసోడ్ కోసం సంప్రదించారు అంటూ వార్తలు వచ్చాయి. అయితే ఇప్పటి వరకు ఎవరు అనే విషయంలో మాత్రం స్పష్టత రాలేదు. డిసెంబర్ 20న ఫినాలే ఎపిసోడ్ ఉంటుంది. అప్పటి వరకు ఎవరు అందుబాటు లో ఉంటారు అనేది చూడాల్సి ఉంది. అలాగే నాగార్జునకు సన్నిహితులు అయిన వారు కూడా ఆ ఎపిసోడ్ లో పాల్గొనే అవకాశం ఉంది. బిగ్ బాస్ మొదటి సీజన్ కు హోస్టింగ్ చేసిన ఎన్టీఆర్ ను తీసుకు వస్తేనే ఫైనల్ ఎపిసోడ్ కు మంచి రేటింగ్ వస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అందుకే నాగార్జున ద్వారా ఎన్టీఆర్ ను బిగ్ బాస్ టీం సంప్రదించారనే వార్తలు వస్తున్నాయి. ఆర్ఆర్ఆర్ సినిమా షూటింగ్‌ను బట్టి ఎన్టీఆర్ ఆ రోజు షోకు హాజరు అయ్యేది లేనిది క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఇటీవలే ఆర్ఆర్ ఆర్ మహాబలేశ్వరం షెడ్యూల్‌ను పూర్తి చేసు కుని వచ్చిన టీం ప్రస్తుతానికి ఖాళీగానే ఉన్నారు. ఎన్టీఆర్ మళ్లీ అప్పటి వరకు బిజీ అయ్యేనా లేదంటే ఖాళీగానే ఉంటాడా అనే విషయంలో క్లారిటీ లేదు. ఒక వేళ ఎన్టీఆర్ ఖాళీగా ఉంటే ఖచ్చితంగా నాగార్జున కోసం వస్తాడనే నమ్మకం వ్యక్తం అవుతుంది.

## చరణ్.. బన్నీలను స్టూడెంట్ లీడర్‌లను చేయబోతున్న కొరటాల

ప్రస్తుతం టాలీవుడ్ లో టాప్ డైరెక్టర్స్ లో ఒకరు కొరటాల శివ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన చేసిన ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను దక్కించుకున్నాయి. ప్రస్తుం కొరటాల 'ఆచార్య' సినిమాను చిరంజీవితో చేస్తున్నాడు. నక్సలైట్ గా మారిన ప్రొఫెసర్ పాత్రలో చిరంజీవి కనిపిస్తాడనే సమాచారం అందుతోంది. ఇదే సమయంలో చరణ్ కూడా ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఆచార్యలో చరణ్ పాత్ర గెస్ట్ రోల్‌కు ఎక్కువ ఫుల్ రోల్ కు తక్కువ అన్నట్లుగా ఉంటుందట. ఆచార్య కోసం చరణ్ స్టూడెంట్ లీడర్ గా కనిపిస్తాడనే వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన షూటింగ్ జరుగుతుంది. త్వరలోనే చరణ్ కూడా షూటింగ్‌లో జాయిన్ అవ్వబోతున్నాడు. ఆచార్య తర్వాత కొరటాల శివ దర్శకత్వం వహించబోతున్న సినిమా ఇప్పటికే కన్ఫర్మ్ అయ్యింది. బన్నీ హీరోగా కొరటాల మూవీ అధికారిక ప్రకటన వచ్చింది. సినిమా నేపథ్యం ఏంటి అనే విషయమై కూడా మెగా వర్గాల ద్వారా అనధికారిక సమాచారం అందింది. బన్నీ తనతదుపరి సినిమాలో హీరోను స్టూడెంట్ లీడర్ గా చూపించబోతున్నాడట. బన్నీని ఇప్పటి వరకు ఎన్నో పాత్రల్లో చూశాం. మొదటి సారి స్టూడెంట్ లీడర్ గా చూపించబోతున్నాడు. ఈ సినిమా పూర్తిగా స్టూడెంట్ రాజకీయాల నేపథ్యంలో సాగుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. భారీ ఎత్తున అంచనాలున్న కొరటాల.. బన్నీల మూవీ వచ్చే సమ్మర్ తర్వాత ప్రారంభం అవ్వబోతుంది.



ప్రారంభం కాకుండానే సినిమాపై జనాల్లో ఆసక్తి నెలకొంది. ఆచార్య లో చరణ్ బన్నీ తదుపరి సినిమాల్లో స్టూడెంట్ లీడర్‌లుగా కనిపించబోతున్న నేపథ్యంలో మెగా ఫ్యాన్స్ చాలా ఆసక్తిగాఎదురు చూస్తున్నారు.

## పూనమ్ కౌర్ కౌంటర్ ఎవరి మీద?



టాలీవుడ్ హీరోయిన్ పూనమ్ కౌర్ వివాదాస్పద ట్వీట్లతో చాలా సార్లు వార్తల్లో నిలిచింది. ఈ టాలీవుడ్ నటి కొన్ని సినిమాల్లో నటించి ఇప్పుడు అవకాశాలు లేకపోవడంతో అప్పుడప్పుడు సోషల్ మీడియాలోనే కనిపిస్తుంటుంది. ఆ మధ్య పవన్ కళ్యాణ్ పై ట్వీట్లతో వార్తల్లో నిలిచింది. కొన్ని సార్లు పవన్ కు అనుకూలంగా.. మరికొన్ని సార్లు వ్యతిరేకంగా ఆమె వ్యాఖ్యలు చేసింది. తాజాగా మరోసారి పూనమ్ కౌర్ వివాదాస్పద ట్వీట్ చేశారు. పవన్ కళ్యాణ్ తో ముడిపడ్డ ఓ అంశంపై ఆమె మాట్లాడింది. సీనియర్ నటుడు ప్రకాష్ రాజ్ ఇటీవల పవన్ కళ్యాణ్ రాజకీయ విధానాల గురించి విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. కొన్ని రోజుల పాటు ఆ వ్యాఖ్యల గురించి పెద్ద చర్చే నడిచింది. ఆయనపై పవన్ ఫ్యాన్స్ జనసేన మద్దతుదారులు విరుచుకుపడ్డారు. ఢిల్లీలో ఆందోళనలు చేస్తున్న రైతులకు ప్రకాష్ రాజ్ తన మద్దతు ప్రకటించారు. రైతుల బాధల గురించి ఆయన మాట్లాడారు. దీనిపై పూనమ్ కౌర్ ఆసక్తికర వ్యాఖ్యలను చేశారు. 'ఒక నటుడు ఒక రాజకీయ నాయకుడు అయిన వ్యక్తి గురించి ప్రకాష్ రాజ్ మాట్లాడితే పెద్ద చర్చనీయాంశం అయ్యాయని.. అవి పతాక శీర్షికలు ఎక్కాయని.. కానీ ఏ పక్షపాతం లేకుండా.. రాజకీయ అజెండా లేకుండా రైతుల గురించి మాట్లాడితే ఎవరూ పట్టించుకోవట్లేదని.. ఇది హిపోక్రసి కాదా' అని పూనమ్ ప్రశ్నించింది. దీనిపై ప్రకాష్ రాజ్ సైతం స్పందించారు. వాళ్లు తమ అజెండా ప్రకారం అంతా చేస్తున్నారని ట్వీట్ చేశారు. తర్వాత పూనమ్ స్పందించారు. రాజకీయ అజెండాకు తాను కూడా బాధితురాలినే అని వ్యాఖ్యానించారు. పవన్ పేరెత్తకుండా ఆయనకు సంబంధించిన విషయంలో పూనమ్ వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ గా మారింది.

## ఖిలాడీ కోసం గ్యాంగ్ లీడర్ బ్యూటీ



రవితేజ హీరోగా రమేష్ వర్మ దర్శకత్వంలో రూపొందబోతున్న మూవీ 'ఖిలాడీ'. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ కూడా రివీల్ చేశారు. ఈ సినిమాను స్పీడ్ గా పూర్తి చేసి వచ్చే దసరా వరకు విడుదల చేయాలనే ఉద్దేశ్యంతో దర్శకుడు మరియు చిత్ర యూనిట్ సభ్యులు ఉన్నారు. భారీ ఎత్తున అంచనాలున్న ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ నటించబోతున్నారు. ఇప్పటికే చాలా మంది పేర్లు పరిశీలిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. వాటన్నింటికి ఫుల్ స్టాప్ పెట్టి మొదటి హీరోయిన్ ను అనధికారింగా కన్ఫర్మ్ చేశారు. దర్శకుడు రమేష్ వర్మ ఇటీవలే నాని గ్యాంగ్ లీడర్ హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ ను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. ఈమె ఇప్పటికే రెండు తెలుగు సినిమాల్లో నటిస్తుంది. రవితేజకు మంచి జోడీ అనుకోవడంతో పాటు ఈమె వల్ల సినిమా వెయిట్ పెరుగుతుందనే అభిప్రాయంతో ఎంపిక చేశారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ సినిమా కోసం మరో హీరోయిన్ గా కేథరిన్ తెర్సాను ఎంపిక చేశారనే వార్తలు వచ్చాయి. కాని ఆమెను కేవలం ఐటెం సాంగ్ కోసమే ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. క్రాక్ సినిమా షూటింగ్ ను మరి కొన్ని రోజుల్లో పూర్తి చేయబోతున్న రవితేజ వెంటనే ఖిలాడీ సినిమాను చేయబోతున్నాడు.

## అక్క మయూర నాట్యం చెల్లి పట్టించుకోదేం?



డ్యాన్స్ అంటే జాన్వీ కపూర్ కి ఎంతటి ప్రేమో చెప్పాల్సిన పనే లేదు. తన డ్యాన్సింగ్ వీడియోలను తరచూ పోస్ట్ చేస్తూ అభిమానులకు టచ్ లో ఉంటుంది. తాజాగా ఆదివారం మధ్యాహ్నం తన ఇన్ స్టాగ్రామ్ లో మరో డ్యాన్సింగ్ వీడియోని జోడించింది. ఈ వీడియోలో పసుపు సల్వార్-కుర్తా ధరించిన జాన్వి.. ఆయుష్మాన్ ఖురానా - భూమి పెడ్నేకర్ నటించిన 2017 చిత్రం శుభ మంగల్ సావ్ ధాన్ నుండి కన్హా మనే నా ట్రాక్ కు డ్యాన్స్ చేస్తోంది. జాన్వీ హార్ట్ టచింగ్ స్టైల్లో డ్యాన్స్ చేయడాన్ని ఈ వీడియోలో చూడవచ్చు. తన సోదరి ఖుషీ కపూర్ మాత్రం ఇదేమీ పట్టనట్టు తన ఫోన్ లో బిజీగా ఉంది. జాన్వి ఈ పోస్ట్ కి ఎంతో ఉల్లాసం కలిగించే శీర్షికను నిర్ణయించింది. మీరు నా సోదరి కంటే ఎక్కువ ఆస్వాధిస్తారని ఆశిస్తున్నాను. బూబూ ఇది చూడటానికి స్వైప్ చేయండి అంటూ జాన్వి అభిమానులను టీజ్ చేసింది. సో క్యూట్ అంటూ అభిమానులు రిప్లయ్ ఇచ్చారు. జాన్వి కపూర్ సోదరి ఖుషీ కపూర్ కథానాయికగా ఆరంగేట్రం చేసేందుకు సన్నాహకాల్లోనే ఉంది. ఇటీవల న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీలో డిప్లొమా జాయినైన సంగతి తెలిసినదే. ఖుషి తన సోదరి ఇన్ స్టాగ్రామ్ ప్రొఫైల్ లో తరచూ కనిపిస్తుంది. కెరీర్ పరంగా.. జాన్వి కపూర్ ఇటీవల గుంజన్ సక్సేనా: ది కార్గిల్ గర్ల్ చిత్రంలో నటించారు. ఇది స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్లో ఆగస్టు 12 న విడుదలైంది. ఈ చిత్రం సినీ విమర్శకుల నుండి మంచి సమీక్షలను అందుకుంది. నెట్ ఫ్లిక్స్ యొక్క ఘోస్ట్ స్టోరీస్ లోనూ జాన్వీ ఒక భాగం. కరణ్ జోహార్ పీరియడ్ డ్రామా తఖ్త్... హర్రర్ కామెడీ రూహి అఫ్జా.. రాజ్ కుమార్ రావు- కార్తీక్ ఆర్యన్ సరసన దోస్తానా 2 చిత్రీకరణలో ఉన్నాయి.

## నా డ్రస్ లపై ట్రోల్స్ ను పట్టించుకోను



హీరోయిన్స్ అంటే అభిమానులతో పాటు విమర్శించే వారు ఉంటారు. అభిమానించే వారు కొన్ని సందర్భాల్లో విమర్శిస్తూ ఉంటారు. వారి ట్రోల్స్ ను కొన్ని సార్లు హీరోయిన్స్ తట్టుకోలేక బరస్ట్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. హీరోయిన్స్ ఎక్కువగా డ్రస్ ల విషయంలో ట్రోల్స్ ను ఎదుర్కొంటూ ఉంటారు. బాలీవుడ్ కొత్త ముద్దుగుమ్మ అనన్య పాండే కూడా ట్రోల్స్ ను ఎదుర్కొందట. కెరీర్ ఆరంభంలో తాను వేసుకున్న డ్రస్ ల వల్ల చాలా మంది నన్ను ట్రోల్ చేశారు. ఆ సమయంలో చాలా బాధ పడ్డాను. ఒకానొక సమయంలో నా డ్రస్సింగ్ స్టైల్ ను మార్చుకోవాలని.. నా అభిరుచికి తగ్గట్లుగా జనాల కోసం కొత్త తరహా డ్రస్సింగ్ ను అలవాటు చేసుకోవాలనుకున్నాను. ఎలాంటి డ్రస్ లు వేసుకున్నా కూడా ట్రోలింగ్ ఆగిపోలేదు. దాంతో ఎవరి గురించో నేను ఎందుకు నా ఇష్టా ఇష్టాలను వదిలేయాలంటూ మళ్లీ నాకు ఆనందాన్ని ఇచ్చే డ్రస్ లనే వేసుకుంటున్నట్లుగా తాజాగా కరీనా కపూర్ టాక్ షో అయిన వాట్ వుమెన్ వాంట్ లో చెప్పుకొచ్చింది. తన కెరీర్ పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నాను అంది. నెపొటిజం పేరుతో కూడా నన్ను చాలా మంది ట్రోల్స్ చేస్తున్నారు. డ్రస్సింగ్.. నెపొటిజం గురించి వస్తున్న ట్రోల్స్ ను నేను పట్టించుకోవడం మానేశాను. వాటిని పట్టించుకుని ఉంటే కష్టం అనే విషయం అర్థం అయ్యింది. అందుకే నేను ట్రోల్స్ ను అస్సలు పట్టించుకోకుండా పాజిటివిటీని మాత్రమే తీసుకుంటున్నట్లుగా చెప్పింది.

## బికినీ బీచ్‌లో హీట్ పెంచిన బిగ్ బాస్ బ్యూటీ



మాల్దీవుల్లో బిగ్ బాస్ బ్యూటీ హల్చల్ ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. ఇటీవల కాజల్ -తాప్సీ- ఎల్లీ అవ్‌రామ్ వంటి టాప్ బ్యూటీస్ మాల్దీవుల విహారంలో అగ్గి రాజేసారు. అయితే అంతకుమించి అన్న తీరుగా చెలరేగిపోతూ బిగ్ బాస్ ఫేం హీనాఖాన్ వాడి వేడిగా యువత రంలో చర్చకు వచ్చింది. హీనా ఖాన్ తన ప్రియుడు రాకీ జైస్వాల్ ఆమె తల్లిదండ్రులతో మాల్దీవుల్లో విహారయాత్రలో ఉంది. గత కొద్ది రోజులుగా విస్తృతమైన ఫోటోషూ ట్లలో పాల్గొన్న హీనా ఒక్కో ఫోటోని ఇన్ స్టాలో షేర్ చేస్తూ వేడి పెంచే స్తోంది. సెలబ్రేషన్ ముగించి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కూడా హీనా తన ఫోటోషూట్లకు సంబంధించిన కొన్ని స్టిల్స్ ని విడుదల చేస్తూనే ఉంది. చీర్స్ టు లైఫ్ అంటూ తాజాగా కొన్ని ఫోటోల్ని రివీల్ చేసింది. ఇందులో ఫోటోలు అంతకంతకు హీట్ పెంచేస్తున్నా యి. సముద్రతీరంలోని ఓ డాబాపై ఫోటోలకు ఫోజిచ్చింది. అలాగే కొన్నిచోట్ల దుప్పటితో కప్పబడి నవి ఉన్నాయి. ఆమె షాంపైన్ గ్లాస్ (కనిపించేది) పట్టుకుని ఉన్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. శనివారం ఆమె నీలిరంగు పోల్కా-డాట్ బికినీ ధరించి సన్ గ్లాసెస్ పెట్టుకుంది. పెద్ద టోపీ ధరించి మైసూర్ మహారాణినే తలపించింది. ఇంతకుముందు ఒక సీప్లేన్ పక్కన ఫోటోషూట్ తో హల్ చల్ చేసింది. కొన్నిసార్లు కొలను వద్ద.. హోటల్ గది లోపలి నుండి వీడియోలను పంచుకుంది. కాజల్ అగర్వాల్ - గౌతమ్ కిచ్లు హనీమూన్.. కత్రినా కైఫ్ విజిట్.. టైగర్ ష్రాఫ్ - దిషా పటాని మాల్దీవుల్లో కొన్ని రోజులు గడిపిన సంగతి తెలిసిందే. ఆధార్ జైన్ తన పుట్టినరోజు పర్యటనలో భాగంగా స్నేహితురాలు తారా సుతారియాతో కలిసి మాల్దీవుల విహారానికి విచ్చేశాడు. ఆ తర్వాత హీనా సెలబ్రేషన్ మంటలు పుట్టిస్తోంది. బిగ్ బాస్ 14 లో గౌహర్ ఖాన్ - సిద్ధార్థ్ శుక్లాతో పాటు 'సీనియర్ పోటీదారుగా' హీనా కనిపించారు. ఆమె రెండు వారాల పాటు ఇతర సీనియర్లతో పోటీపడినా చివరికి నింటి నుండి నిష్క్రమించింది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989